


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 06 ఫిబ్రవరి 2026

పేజీలు 16




**అవినీతి అక్రమాలు వేధింపులే కారణం**

- సీఎంవో లో ఫిర్యాదుల వెల్లువ!?
- అదేవిధంగా ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ కు భారీగా ఫిర్యాదులు
- బహుజన సమాజ్ పార్టీ నాయకులు స్వయంగా వెళ్ళి ఆధారాలు సమర్పణ

## సత్యసాయిజిల్లా ఐసిడిఎస్ పీడీపై

# ఫిర్యాదుల పరంపర

- సీరియస్‌గా పరిగణిస్తున్న రాష్ట్ర ఐసిడిఎస్ శాఖ
- ప్రక్షాళనకు రంగం సిద్ధం చేస్తున్న వైనం

**శ్రీసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:**

> "శ్రీ సత్యసాయిజిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల అవినీతి అక్రమాలు బెదిరింపులు మితిమీరిపోతున్నాయని ఒక విధంగా రాజ్యాంగ అరాచక శక్తిగా మారిందని ఆమెపై విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సీఎంవో తోపాటు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ కు నేరుగా ఫిర్యాదులు అందుతున్నాయి.

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల పై నిత్యం పిర్యాదులు అందుతుండడంతో సీరియస్ గా పరిగణిస్తున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. పుట్టపర్తికి చెందిన పలువురు బాధితులతో పాటు బహుజన సమాజ్ వాజ్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సైతం సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా నేరుగా రాష్ట్ర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి న కలిసి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ఆ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్ పేర్కొంటున్నారు. అదేవిధంగా పలువురు పిడి ప్రమీల బాధితులు సైతం ఫిర్యాదులు చేస్తూ పిడి అరాచకాలు అక్రమాల నుంచి తమను కాపాడాలని పలువురు విన్నవించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

# లంచం తీసుకుంటూ..

## ఏసీబీకి చిక్కిన ఏబీసీడబ్ల్యూఓ గుర్రం బాలాజీ

**హాస్టల్ వార్డెన్ వద్ద రూ. 15వేలు లంచం తీసుకుంటూ చిక్కిన వైనం**



కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని చైర్మన్ వీధిలో ఉంటున్న బీసీ వెల్ఫేర్ అధికారి గుర్రం బాలాజీ లంచం తీసుకొంటూ ఏబీసీ అధికారులకు గురువారం పట్టుబడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా డీఎస్పీ ప్రసాద్ రెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలావున్నాయి. గాండ్లపెంట హాస్టల్‌వార్డెన్‌గా ఉన్న లక్ష్మినారాయణ పనిచేస్తున్నారని, పాత బిల్లుల మంజూరు కోసం రూ.18వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారని, దీంతో రూ. 15వేలు ఇచ్చేందుకు వార్డెన్ లక్ష్మినారాయణ సిద్ధమయ్యాడని, దీనితో హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణ ఏబీసీని ఆశ్రయించడం జరిగిదందన్నారు. గురువారం పట్టణంలోని ఆయన ఇంటిలో లక్ష్మినారాయణ వద్ద రూ. 15వేలు లంచం తీసుకొంటుండగా పట్టుకొన్నట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో విచారించడం జరిగిందని, సదరు అధికారిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచి, రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ దాడులలో సీఐలు హమీద్‌ఖాన్, మోహన్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రాయలసీమకు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు

# చేసింది శూన్యం

- జగన్ సీమను ఎడారిగా మార్చాడు
- జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్లో సీమకు 2000 కోట్లు ఖర్చు చేశారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు 19 నెలల్లో 8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశారు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:**

రాయలసీమకు వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు చేసింది శూన్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టుల ను రద్దుచేసి సీమను ఎడారి చేశాడంటూ ఎమ్మెల్యే విమర్శించారు. కృష్ణనదిలో మిగులు జలాలు కోరబోమని వైయస్సార్ ప్రజాస్వార్ ట్రిబ్యునల్ కు లేఖ రాసి రాయలసీమ రైతుల గొంతుకోశాడని, అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తున్న జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదంటూమండిపడ్డారు. కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు ఏంటిది కేసీఆర్ తో ఒపించి సంతకం చేయించి చంద్రబాబు సాధిస్తే, సెక్షన్ 3పై చర్చించేలా జగన్ అపెక్స్ కౌన్సిల్లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి ద్రోహం చేశాడని ఆరోపించారు.

02 పేజీలో

## ఢిల్లీలో కదం తొక్కిన

# అనంత ఉపాధ్యాయులు..

- సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయించి.. సిపిఎస్ ను రద్దు చేయాలి..



అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ డిమాండ్

గళం విప్పిన ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

జాతీయస్థాయిలో ఏడు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు అఖిలభారత జాయింట్ యాక్షన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దీని ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు మాట్లాడుతూ..

02

## పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కూటమి సర్కార్ పనిచేస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి , పేర్కొన్నారు... రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో హీరేహాళ్ మండల వ్యాప్తంగా లబ్ధిదారులు, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.. కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి తలారి గంగాధర్, చెర్లోపల్లి ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పేస్వామి, మాజీ మండల్ కన్వీనర్ మాకాశి వెంకటేశులు, బీరుగుడా తిప్పేస్వామి, శ్రీరాములు,సెట్రిక్ విజయ్, కనికిరి వన్నూరు స్వామి నాగ, గోవిందు, మాకాసి బసవరాజు, పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలకు క్రీడా సామాగ్రి పంపిణీ ..



కుందుర్పి (మేజర్ న్యూస్) : మండల పరిధిలోని అపిలేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ చేసినట్లు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు బిసి తిమ్మప్ప తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను కూడా అలవర్చు కోవాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు లక్ష్మన్న, శివప్రసాద్,అపిలేపల్లి ఉపాధ్యాయులు రాజ, యర్రగుంట ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా పంట నమోదు పూర్తి చేయాలి

**- ఏవోల సమావేశంలో ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నిర్ణీత గడువులోగా రబీ సీజన్ పంట నమోదు పూర్తి చేయాలని అనంతపురం డివిజన్ ఏవోలకు ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్ లో ఏవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రబీ సీజన్ పంట నమోదును ప్రభుత్వ ఆదేశాల మేరకు .. వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రైతు సెల్ ఫోన్ లోను... రైతు యాప్ ను ఇన్స్టాల్ చేయాలని, ప్రతి రైతుకు యూనిక్ ఐడీ క్రియేట్ చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంట పొలాలను సందర్శించి.. తెగుళ్ళు, పంట దిగుబడి కోసం తగిన సలహాలు సూచనలు అందించాలని ఏవోలకు ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులందరూ విధిగా పిఎంఏ యాప్ లో హాజరు నమోదు చేయాలని, కేటాయింపులు లక్ష్యాలను పూర్తి చేయాలని ఏడిఏ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు పాల్గొన్నారు.

## జెడి సుబ్బారావును కలిసిన అప్పుస్మ నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం కు విచ్చేసిన విద్యాశాఖ జేడీ సుబ్బారావుని అప్పుస్మ నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు నాయుడు, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై జేడీకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అప్పుస్మ రాష్ట్ర నాయకులు నాగరాజు, నగర అధ్యక్షులు లోకనాథ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్మూర్తి, ఇక్బాల్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయిజిల్లా ఐసిడిఎస్ పీడీ పై ఫిర్యాదుల పరంపర

▸▸ మొదటి పేజీ తరువాయి

పుట్టపర్తి చెందిన చంద్రమోహన్‌తో పాటు మరో పది మంది దాకా నేరుగా సీఎంఓకి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో వారి ఫిర్యాదులను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా పంపి వీటిపై సమగ్ర విచారణ చేయాలని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ప్రాజెక్టు డైరెక్టర్ పిడి అవినీతి అక్రమాలు వేధింపులపై విచారణకు సర్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**మొదటినుంచి వివాదాస్పద పీడిగా ముద్ర..**

ప్రమీల సిడిపిఓ నుంచి పీడీగా పదోన్నతి పై సత్యసాయి జిల్లాకు గత ఏడాది ఆగస్టులో బాధ్యతల తీసుకున్నారు. ఇవే చిత్తూరు జిల్లాలో సిడిపిఓగా పనిచేసినప్పుడు కూడా వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు. తమ అక్రమాలకు సహకరించకపోయినా తన మాటను ఖాతరు చేసిన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తో ఆమె టార్చర్ తట్టుకోలేక కొందరు బదిలీ పై వెళ్లిపోగా, ఓ అంగన్వాడీ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేసుకొన్న సంఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. వైసిపి వీరాభిమానిగా ఉన్న ప్రమీల అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి వద్ద పీఏ పనిచేసినట్లు వైసీపీ వర్గాల ద్వార తెలుస్తోంది. అక్కడ కూడా మేకవన్నే పులిలా వ్యవహరిస్తూ కొందరిపై ఆధిపత్యం వహిస్తుండడం వల్ల కేడర్ ఎక్కడ దెబ్బ తింటుందోనని పీఏ గా తప్పించినట్లు సమాచారం. ప్రస్తుతం పదోన్నతిపై సత్యసాయి జిల్లాకు వచ్చిన తర్వాత తనకు అనుకూలంగా వ్యవహరించని వారిపై పగపట్టి వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీడీఎస్ కాంట్రాక్టర్ ద్వారా భారీగా అక్రమార్జనకు పాల్పడుతూ ప్రతి పథకం లోని నిధులను స్వాహా చేస్తూ కొల్లగొడుతున్నట్లు ఆశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇటీవల సాక్ష్యం అంగన్వాడి పథకం కింద రూ.30 లక్షల దాకా నిధులు వస్తె సాక్షాత్తూ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నే మస్కా కొట్టి చడీ చప్పుడు కాకుండా అనంతపురంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్ ద్వారా నాసిరకం స్టీల్ సామానులు కొనుగోలు చేసి భారీగా నిధులు కైకర్యం చేసినట్లు కొందరు అంగన్వాడి కార్యకర్తలు పేర్కొనడం పలువురిని ఆకాశర్యానికి గురిచేస్తోంది. ఈ సమస్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద దుమారం రేపుతోంది.

**ప్రక్షాళన దిశగా రాష్ట్ర శాఖ..**

సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ లో గత ఎనిమిది నెలలు గా చోటు చేసుకుంటున్నా పరిణామాలపై ఆ రాష్ట్ర శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. ఇక్కడ జరుగుతున్న పరిణామాలు రాష్ట్ర అధికారులకు తలనొప్పిగా మారినట్లు సమాచారం. నిత్యం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీలపై ఫిర్యాదులు అందుతుండడంతో అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిగ్గు తెల్చేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ చర్యలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఐసిడిఎస్పీడీగా ప్రమీల బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ఏ పథకాలు వచ్చాయి నిధులు ఎలా వెచ్చించారు. నిధులు కాజేయడానికి నకిలీ ఓచర్లు సృష్టించారా లేదా సంబంధిత సెంటర్ల ద్వారా బిల్లులు అనధికారికంగా వేసుకొని స్వాహా చేశారన్న వాటిపై విచారించడానికి సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే విచారణకు అర్జీడిని నియమించడం ద్వారా అవినీతి నీరుగారి పోయే పరిస్థితి పోలేదని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అర్జేడీ, పీడీ ప్రమీల మధ్య మంచి సాన్నిహిత్యం ఉండడంతో పీడీ అవినీతిని వెనకేసుకొచ్చే అవకాశం లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు.

## రాయలసీమకు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు చేసింది శూన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.3825 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి రూ.900 కోట్లు మట్టి పనులకు బిల్లులు చెల్లించుకున్నారని తెలిపారు. 2020వ సంవత్సరంలో ఎన్జీటీ ఆదేశాలతో పనులు నిలిచిపోయినట్లు తెలిపారు. 2014–19 లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రూ.12 011 కోట్లు, రూ. 19 నెలల్లో 8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి బాధితుల కోసం ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇసుక మాఫియా దొబ్బిడికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టు కు కీలకమైన గోరుకల్లు జలాశయం నిర్వహణ ప్రమాదంలో పడిందని, ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా జగన్ మోహన్ రెడ్డి విడుదల చేయలేదని విమర్శించారు. జలాశయాల నిర్వహణను గాలికి వదిలేశారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పించ డ్యామ్ దెబ్బతి నిందని, అలగనూరు బ్యారేజ్ జలాశయం గట్టు కిందికి కుంగిపోయిందన్నారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంతో తుంగభద్ర డ్యామ్ 19 వ క్రస్ కొట్టుకుపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం తర్వాత క్రష్ ప్రోగ్రామ్ లాగా పనులు చేసి కేవలం ఐదు రోజుల్లో గేట్లను మరమ్మత్తు చేయించారన్నారు. దీంతో సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడుకోగలిగామని తెలిపారు. తుంగభద్ర క్రాస్ గేట్ల రిమోట్ కంట్రోల్ సిస్టం పనులు రూ. 54.42 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం గోదావరి నది ద్వారా సముద్రంలోకి కలిసిపోతున్న సుమారు 3000 టీఎంసీల నీటిని నుంచి 200 టీఎంసీల నీటిని ఎత్తి పోయడం ద్వారా రాయలసీమ ప్రాంతం శాశ్వత అవసరాలు తీర్చాలని ముఖ్య మంత్రి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బొల్లాపల్లి జలాశయానికి 173 టీఎంసీల నీటిని విలువ చేయగల సామర్థ్యం కలిగి ఉండి రాయలసీమ భవిష్యత్తు అవసరాలను తీర్చడమే కాకుండా రాయలసీమను రత్నాలసీమగా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఢిల్లీలో కదం తొక్కిన అనంత ఉపాధ్యాయులు..

▸▸ మొదటి పేజీ తరువాయి

2010 కంటే ముందు నియామకం పొందిన దేశంలో 30 లక్షల మంది ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి లేదా పార్లమెంట్ లో చట్టం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ అమలు చేయాలని, కొన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన జిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్లను ఉద్యోగ ఉపాధ్యాయులను ఇప్పటికే తిరస్కరించారని, పాత పెన్షన్ అమలు చేయడం తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయాన్ని కోరుకోవడం లేదన్నారు. జాతీయ విద్యా విధానం లో లోపాలను సవరణలు చేపట్టి అమలు చేయాలని, ఎన్సీఈఆర్టీ సిలబస్ ను అమలు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛనిచ్చి ఎస్ సి ఈ ఆర్ టి సిలబస్ కు ప్రాధాన్య ఇస్తూ మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలో బోధ నేతర పనులు వలన విద్యా విధానం కుంటుపడుతుందని, బోధ నేతర పనులు చేయడానికి నాన్ టీచింగ్ సిబ్బందితో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని పాఠశాలల విలీనం ప్రతిపాదనలను రద్దు చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న పది లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ తదితర విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్ల పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుండిఎస్టియు కృష్ణ మూర్తి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ అనంతపూర్ జిల్లా ఎస్టియు నాయకులు చెన్నారాయప్ప రవన్న తిప్పేస్వామి రాధాకృష్ణంరాజు సుబ్బరామప్ప శివలింగప్ప మంజునాథ్ రామాంజనేయులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## జక్కలవడికిలో ఎయిడ్స్ పై అవగాహన

కనేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం జక్కలవడికి గ్రామంలో ఎర్రగుంట పిహెచ్సి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఎర్రగుంట పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా మల్లీశ్వరి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించడం జరిగింది. డీ.ఆర్.పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ అలాగే హెచ్.ఐ.వి ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. అలాగే నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ బి.పి మరియు షుగర్ వంటి వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ అవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జోనల్ సూపర్వైజర్ శ్రీరా ములు మాట్లాడుతూ టీ.బి గురించి అవగాహన కల్పిస్తూ అలాగే టీ.బి యొక్క లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిని వివక్షత కి గురిచేయకూడదని తెలియజేశారు. ఏఎన్ఎమ్ ఇందిరా, గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే వారి పౌష్టికాహారం తీసుకోవాలి అన్నారు. హెచ్.ఐ.వి పరీక్షలతో పాటు బిపి, షుగర్, హెచ్.బి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా మల్లీశ్వరి, ఎంపీహెచ్ఈఓ తిరుపాల్ నాయక్, ఎంపీహెచ్ఏ మురళీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ పద్మలత, ఏఎన్ఎం ఇందిరా, ఎ.ఎల్.హెచ్.పి రాజేశ్వరి, జోనల్ సూపర్వైజర్ శ్రీరాములు లింక్ వర్కర్స్ నాగేంద్ర, నాగరాజు, 104 సిబ్బంది వన్నూరు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బార్ లీజుల ఎంపిక ప్రక్రియ పూర్తి!!

## నాలుగు బార్లకు లాటరీ ద్వారా లైసెన్సుదారుల ఎంపిక!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో రెండు వేల ఇరవై ఐదు నుంచి రెండు వేల ఇరవై ఎనిమిది లీజు కాలానికి సంబంధించి బార్ లైసెన్సుల ఎంపిక ప్రక్రియ ఈరోజు పూర్తయ్యింది. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి మున్సిపాలిటీ, గుంతకల్లు మున్సిపాలిటీ మరియు రాయదుర్గం మున్సిపాలిటీల పరిధిలో మొత్తం ఏడు బార్లకు గాను దరఖాస్తులు స్వీకరించారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు బార్లకు పన్నెండు దరఖాస్తులు అందగా, గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఒక బార్‌కు నాలుగు దరఖాస్తులు, మరో బార్‌కు ఒక దరఖాస్తు అందింది. ఈ విధంగా మొత్తం పదిహేడు దరఖాస్తులు స్వీకరించారు. మిగిలిన రెండు బార్లకు మాత్రం దరఖాస్తులు నమోదు కాలేదు. ముందుగా గెజిట్‌లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు అనంతపురం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ నిర్వహించి నాలుగు బార్లకు లైసెన్సుదారులను ఎంపిక చేశారు. గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో ఒక



బార్‌కు నాలుగు దరఖాస్తులు రావడంతో ఆ బార్‌కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి ఏడో తేదీ వరకు పొడిగించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రామమోహన్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు. లాటరీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో బార్ లీజుల ప్రక్రియ క్రమబద్ధంగా కొనసాగుతుండటంతో దరఖాస్తుదారుల్లో స్పష్టత ఏర్పడిందని అధికారులు వెల్లడించారు.



# పెన్షనర్లకు త్వరితగతిన మెడికల్ క్లెయిమ్‌లను మంజూరు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. మల్లీశ్వరిను జిల్లా పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, శీలా జయరామప్ప, కమిటీ నాయకులు గురువారం ఆమె ఛాంబర్ లో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సూపర్డెంట్ డా. మల్లీశ్వరికు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ 2026 సంవత్సర డైరీ, నోట్ బుక్ ను అందజేశారు. జిల్లాలోని పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ క్లెయిమ్ లను ఎప్పటికప్పుడు పరిశీలించి.. త్వరితగతిన మంజూరు చేయాలని, దీని ద్వారా జిల్లాలో వయోభారం, అనారోగ్యంతో జీవనాన్ని సాగిస్తున్న పెన్షనర్లకు కొంతైనా వెసులుబాటు కలుగుతుందని పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు సూపర్డెంట్ కు తెలియజేశారు. దీనిపై సూపరిండెంట్ మల్లీశ్వరి సానుకూలంగా స్పందిస్తూ... సంబంధిత సెక్షన్ పర్యవేక్షకులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి కిష్టప్ప, కార్యనిర్వాహక సభ్యులు సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## మహిళలకు కుట్టుపై ప్రత్యేక శిక్షణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహిళలను అన్ని రంగాల్లో రాణించి, వారి సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ తెలిపారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలకు కుట్టుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవి ప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బివిఎన్ శ్రీదేవి, తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, మాదినేని రామాంజనేయులు, మోపిడి గోవిందు, ఎస్సీ సెల్ కార్యదర్శి వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ హాజరై మాట్లాడారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా టైలరింగ్ పై ఆధారపడి జీవనం సాగించే డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు కొత్త డిజైన్లపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీవో రవి ప్రసాద్, సిడిపిఓ డాక్టర్ బివిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ కుట్టుపై ఆధారపడి జీవించే మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరికి కొత్త డిజైన్లపై శిక్షణ ఇప్పించి, అవసరమైన డిజైన్లలో దుస్తులు కుట్టడానికి ఆర్డర్లు ఇప్పించేందుకు వెలుగు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్ రవి సినీ కాస్ట్యూమ్స్ డిజైనర్ ద్వారా వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వెలుగు ఏపిఎం శివయ్య, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# నేడే శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించబడనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సం" ఉత్తరాయణం మాఘమాసం కృష్ణ పక్షం పంచమి 6వ తేదీ శుక్రవారం శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాలు: ఉదయం 6గంటల నుండి గణపతి పూజా, పుణ్య హవాచనం, శ్రీ మంజునాథ స్వామి ఏక వార రుద్రాభిషేకం, పాలాభిషేకం, కలశస్థాపన, ఋత్విక్ గర్వాణీ, గణపతి హోమం నవగ్రహహోమం, మృత్యుంజయహోమం, పూర్ణహుతి, మహా మంగళహారతి, తీర్థప్రసాద్వినియోగం, అనంతరం అన్నదాన వితరణ నిర్వహించబడును. ఈ పూజా కార్యక్రమాలు కె చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో జరుగును. కావున బెలుగుప్ప గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని మంజునాథ స్వామి కృపకు పాత్రగలరని ప్రార్థన, 4:00 గం"స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించబడును, అలాగే శివ స్వాములచే అగ్నిగుండ ప్రవేశం రాత్రి 8:30 గంటలకు నిర్వహించబడును.

# 572మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుపేదలకు గురువారం పట్టాలు అందజేశారు. మండల వ్యాప్తంగా 572 లబ్ధిదారులకు ఇంటి పట్టాలు రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు, స్థానిక నాయకులు, బొమ్మనహాల్ తహసీల్దార్ సి మునివేలు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ భర్త ముల్లంగి నారాయణస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, పార్టీ కన్వీనర్ బలరాం రెడ్డి, స్థానిక నాయకులు వైకేసప్ప, వివిల్ రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆనంద్, టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రాతి దూలం పోటీలు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలోని బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న రాతిదూలం లాగుడు పోటీలు రెండవ రోజు ఉత్సాహంగా జరిగాయి. గురువారం ఆలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీల్లో ఆరు ఆరుపళ్ళ విభాగంలో 10జతలు వృషభాలు పాల్గొనగా పోటీలు పోటాపోటీగా జరిగాయి ఈ పోటీల్లో బేతంచేర్ల కు చెందిన వృషభాలు మొదటి బహుమతి సత్యసాయి జిల్లా పుల్లేటిపల్లే కు చెందిన వృషభాలు రెండవ బహుమతి, తెలంగాణకు వృషభాలు మూడవ బహుమతి పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నరెడ్డి యాదవ్, మండల కన్వీనర్ లక్ష్మీ రంగయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఉపాధ్యాయుల చేయూత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని ఎం గౌతమి బాయి చిన్నపుట్టి నుంచి మల్టిపుల్ డిజార్డర్ (డిజేబుల్) అనారోగ్యంతో బాధపడుతోంది. కొన్ని రోజులు నుండి విద్యార్థిని ఈ సమస్యతో ఎక్కువగా బాధపడుతుంది. మెడిసిన్ కు ఎక్కువ ఖర్చవడంతో విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు స్పందించి, విద్యార్థికి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి పాఠశాల హెచ్ఎం వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం చేతులమీదుగా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. డిసెంబర్ లో జరిగిన జిల్లా స్థాయి పారా ఒలంపిక్స్ స్పోర్ట్స్ ఈవెంట్లో అమ్మాయి పాల్గొనడం విశేషం. అందుకు సంబంధించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్ ను గౌతమి భాయికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని గౌతమి బాయి చిరునవ్వుతో తన హర్షాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవింద్ రెడ్డి, బి వనిత పాల్గొన్నారు.

# దర్గా హొన్నూరులో ఇంటి పట్టాలు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం 94 ఇంటి పట్టాలను దర్గా వన్నూరు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దర్గా వన్నూరు గ్రామంలో టిడిపి నాయకుల చేతుల మీదుగా పట్టాలు 94 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశప్ప, వివిల్ రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి ఆనంద్, స్థానిక నాయకులు వి నాగరాజు, ముక్కన్న, మహమ్మద్ రఫీ, నాగప్ప వన్నప్ప, సంతోష్, వై శివరాజ్, ఎలవప్ప తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల చైర్మన్ల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : అమరావతి పేరేడ్ గ్రౌండ్ లో రాష్ట్రంలోని మొత్తం 6047 సాగునీటి సంఘాలు, 58 ప్రాజెక్టు కమిటీలు 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నిర్వహించిన సమావేశానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే హాజరయ్యారు.. రాష్ట్రం లో సాగునీటి పథకాల నిర్వహణ, నీటి నిలువతో పాటు భూగర్భ జలాల పెంపు, రీఛార్జింగ్, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, డ్రోన్ల వినియోగం, రిమోట్ కంట్రోల్ మోటార్ల వినియోగం వంటి వాటిపై వారికి అవగాహన కల్పించడంతో పాటు కొత్తగా సాగునీటి ప్రాజెక్టులపై సమావేశా నికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సాగునీటిసంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

# మూతపడిన మార్కెట్ యార్డ్ చెక్‌పోస్ట్



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలోని హెచ్ఎల్సీ కాలువ సమీపంలో ఉన్న ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో ఉన్న మార్కెట్ యార్డ్ చెక్పోస్ట్ గురువారం మూతపడింది. ఈ చెక్ పోస్ట్ మీదుగా వాహనాలలో వివిధ ధాన్యాలు కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నారు. వాహనాలు తనిఖీ చేయవలసిన మార్కెట్ యార్డ్ సిబ్బంది మూత వేయడంతో వాహనాలు యదేచ్ఛగా కర్ణాటకకు తరలిపోతున్నాయి. మార్కెట్ యార్డ్ చెక్పోస్ట్ ను తనిఖీ చేయాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మార్కెట్ యార్డ్ చెక్పోస్ట్ మూతపడకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## అహుడ గ్రీవెన్స్‌లో ప్రతి సమస్యను పరిష్కరించాలి..

### పలు అర్జీలను స్వీకరించిన చైర్మన్ టిసి వరుణ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అహుడా గ్రీవెన్స్ కు వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించాలని చైర్మన్ టీసీ వరుణ్ అధికారులను ఆదేశించారు. గురువారం అహుడ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో చైర్మన్ పలు అర్జీలను స్వీకరించారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా అహుడ పరిధిలోని లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని చైర్మన్ టిసి వరుణ్ అహుడ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఎంఐ జి లేఔట్లలో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధం

### దాదాపు రూ.1.50లక్షలు నష్టం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం పూజారి గంగాధర్ స్వామి కి చెందిన గడ్డివాము కు అగ్గి పడడంతో గడ్డివాము దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు పశువుల మేత కోసం ఉంచిన గడ్డివాముకి నిప్పు పడడంతో గడ్డి వాము కు మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కలకు మంటలు వ్యాప్తి చెందకుండా ఆర్పడానికి ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాకపోవడంతో కళ్యాణదుర్గం అగ్నిమాపక కార్యాలయముకు సమాచారం తెలుపగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు వ్యాప్తి చెందకుండా మంటలు నార్పడం జరిగింది. అప్పటికే దాదాపు ఒకటిన్నర లక్ష రూపాయలు విలువ గల గడ్డి అగ్నికి ఆహుతి అయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దాం

### - లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్



లేపాక్షి మేజర్ న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ కృషి చేయాలని దుర్గా వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల్లో యువత సహాయకులుగా ముందుండాలని, శివపార్వతుల బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా జరిగేలా అందరూ సహకరించాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం (ఫిబ్రవరి 7) ఉదయం 11 గంటలకు లేపాక్షి ఆలయ ఆవరణంలో సహాయకుల కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని చైర్మన్ తెలిపారు. శివరాత్రి జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక, కళా, సాంప్రదాయ కార్యక్రమాల్లో స్థానిక కళాకారులకు, విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే వారు ముందుగా తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. లేపాక్షి ఆలయ తరపున అందరినీ ఈ సమావేశానికి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు.

## బడ్జెట్లో నిర్దిష్ట కేటాయింపులు జరిగేలా చొరవ చూపండి

### ఎమ్మెల్యేలకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుల విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న ఆర్థిక ప్రయోజనాల బిల్లులకు సంబంధించి.. ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే 2026- 27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్లో నిర్దిష్ట కేటాయింపులు జరిపేలా చొరవ చూపాలని అనంతపురం అర్బన్, తాడిపత్రి ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, జేసీ అస్మిత్ రెడ్డికు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి గోపికృష్ణ, ఎస్ రాము నాయక్ ఆధ్వర్యంలో గురువారం వారి కార్యాలయాలకు వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ల తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏపిఎన్జి,జిఓ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ





ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీఎన్జిజిఓ (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం) ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్, డైరీ ప్రతి ఉద్యోగికి ఉపయుక్తంగా ఉన్నాయని ఎంపీడీవో రవిప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఉరవకొండ తాలూకా ఏపీఎన్జిజిఓ 2026 నూతన క్యాలెండర్ డైరీలను తాలూకా అధ్యక్షులు ఎం భాస్కర్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించగా ఎంపీడీవో రవి ప్రసాద్, సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం తాలూకా అధ్యక్షులు ఎం. భాస్కర్ బాబు, ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. అనం తరం జిల్లాస్థాయిలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు స్వీకరించిన ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ ను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆయనను శాలువతో పూలమాలలు వేసి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు జి జగన్నాథ్, జి అశ్వర్థ నారాయణ, దేవరకొండ ప్రసాద్, పర్వతప్ప, ట్రెజరర్ ధనశేఖర్, కార్యదర్శులు ప్రసాదరావు, అబ్దుల్ మునాఫ్, విజయ్ కుమార్, అరుణమ్మ, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.





## రాయలసీమకు చంద్రబాబు తీరని అన్యాయం చేశారు

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో చీకటి ఒప్పందం : తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వందో వైఖరి అవలంబిస్తున్నారని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం చీకటి ఒప్పందం కుదిరించుకొని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని తలారి రంగయ్య ధ్వజమెత్తారు. ప్రజలంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పోతిరెడ్డిపాడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తలారి రంగయ్య పాల్గొన్నారు. సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ సీమ ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలది పొందాలని చూసే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత దక్కిందని, ఏడు కూటమి ప్రభుత్వం వాటిని ఆటకెక్కించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, కన్వీనర్లు గోళ్ల సూరి, చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యనిర్వహక ఎర్రంపల్లి కృష్ణమూర్తి, దొడగట్ట మురళి, ఇనుముల దొడ్డి విజయకుమార్, నిజవల్లి బాబు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ వార్డ్ సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎం 3 కు ఇతర పనులను అప్పగించం..

### జిల్లా అధ్యక్షుడికి జిల్లా కలెక్టర్ హామీ



అనంతపురం మేజర్ న్యూస్ : గ్రామ వార్డు సచివాలయం లలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలు, గ్రేడ్ 3 ఏఎన్ఎం లకు ఆరోగ్య విధులు తప్పించి మరొక పని అప్పగించడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ హామీ ఇచ్చినట్లు ఏపీ ఎన్జీవో అనంతపురం జిల్లా అధ్యక్షుడు జక్కుల మాధవ్ తెలిపారు. గురువారం ఆయన జిల్లా తాలూకాస్థాయి ఎన్జీవో సంఘం నాయకులతో కలిసి కలెక్టర్ ని కలిసి సంఘం నాయకులను జిల్లా కలెక్టర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మాతా శిశు సంరక్షణ, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాల్లో ఆరోగ్య రక్షణకు పాటుపడుతూ జాతీయ ఆరోగ్య పథకాల అమలకు పాటుపడుతుంటారని, ఇలాంటి సందర్భంలో వారిని ఇతర కార్యక్రమాల కోసం ఆరోగ్య పథకాలు పక్కనపెట్టి విధులు అప్పగించడం భావ్యం కాదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించి కలెక్టర్ మహిళా ఆరోగ్య సిబ్బందిని ఇతర కార్యక్రమాలకు, సర్వేలకు వినియోగించరాదని గతంలో పలుసార్లు చెప్పడం



జరిగిందని, అయినప్పటికీ అక్కడక్కడ ఇతర పనులు అప్పగిస్తున్నట్లు తెలిసిందన్నారు. దీనిపై ఇప్పటికిప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా, ఏఎన్ఎం లను ఇతర కార్యక్రమాలకు వాడరాదని ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. కలెక్టర్ స్పందనకు జిల్లా అధ్యక్షుడు మాధవ్ సంతోషం వ్యక్తం చేస్తూ.. కలెక్టర్ కు కృతజ్ఞత తెలిపారు. జిల్లాలో ఇంకా ఎక్కడైనా ఏఎన్ఎం లను ఇతర కార్యక్రమాలకు పురమాయిస్తుంటే వెంటనే తన దృష్టికి తీసుకోవాలని కోరారు. ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని, 94922 92240 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీవో జిల్లా కార్యదర్శి రవికుమార్, కోశాధికారి ప్రవీణ్ మహిళా అధ్యక్షురాలు జమిల బేగం, ఉపాధ్యక్షులు శ్రీధర్ ,లక్ష్మీనారాయణ, అక్కులప్ప, మనోహర్ రెడ్డి, దస్తగిరి ,నరసయ్య, రిషికేశ్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వేలంపాట వాయిదా..

### ఈనెల 12న పునః నిర్వహణ

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని పాతూరు కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్ రుసుము వసూలు చేసేందుకు గురువారం వేలంపాట నిర్వహించారు. అయితే ఈ




వేలంపాటలో పాల్గొనేందుకు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు వేలంపాటను రద్దు చేశారు. తిరిగి ఈనెల 12వ తేదీన వేలంపాట నిర్వహిస్తామని కమిషనర్ బాలస్వామి తెలిపారు.



# తిరుపతి లడ్డూ కల్తీలో శిక్ష తప్పదు !

- -కల్తీ నెయ్యి వ్యవహారం బట్ట బయలవ్వడంతో వైసీపీలో వణుకు
- - ఆ పార్టీ శ్రేణులను రెచ్చగొడుతున్న జగన్
- -కాపులకు జగన్ నమ్మకద్రోహం
- - సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ సస్య శ్యామలం
- -సీమకు జగన్ చేసింది శూన్యం
- -ఒక్క రిజర్వాయర్ నిర్మించలేదు...
- - మంత్రి సవిత పిలుపు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మహాప్రసాదం వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందనే విషయం బట్టబయలవ్వడంతో వైసీపీలో వణుకు ప్రారంభమైందని, ఈ ప్రమాదం నుంచి బయటపడడానికి బూతులు తిడుతూ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశారని జగన్ పైనా, ఆ పార్టీ నాయకులు పైనా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండి పడ్డారు. కాకిలాగా ఊరూరూ తిరుగు తూ, కాపులను మభ్యపెట్టి, వారిఓట్ల ను దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని జగన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హిందువులు మహా ప్రసాదంగా భావించే తిరుపతి లడ్డు లో కల్తీ నెయ్యి కలిసిందని స్వయంగా సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. వైసీపీ నాయకుల అవినీతితో హిందువులు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారం బట్టబయలవ్వడంతో వైసీపీ నాయకులు బూతులు తిడుతూ, రప్పా రప్పా నరుకుతా మంటూ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశారన్నారు. ఆ కుట్రలో భాగంగానే సీఎం చంద్రబాబు నాయుడిని, మంత్రి నారా లోకేశ్ ను వైసీపీ నాయకులు జోగి రమేష్, అంబటి రాంబాబు దూషించారన్నారు. వైసీపీ నాయకులు ఎంత రెచ్చగొట్టినా తాము సంయమనంతో ఉంటున్నామని, తమకు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ముఖ్యమని మంత్రి సవిత తేల్చిచెప్పారు.

### కాపులకు జగన్ తీరని ద్రోహం

2019 ఎన్నికల ముందు కాపులను ఓటు బ్యాంకుగా జగన్ వాడుకున్నారని మంత్రి సవిత మండి పడ్డారు. కాకిలాగా ఊరూరా తిరుగుతూ, కాపులకు మేలు చేస్తానంటూ వారి ఓట్లను దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో బీసీలపై, కాపులపై అక్రమ కేసులు బనాయించినప్పుడు గాని, దాడులు చేసినప్పుడు గాని జగన్ ను వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు.

### వైసీపీ శ్రేణులను రెచ్చగొడుతున్న జగన్

తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పాలిస్తోందని, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోతోందని, సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న ఈ వ్యవహారం లో తాము జోక్యం చేసుకోలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. తాము తలుచు కుంటే, ఈ 18 నెలల కాలంలో వైసీపీ నాయకులు బయట కురాగలిగేవారా...జగన్ పరామర్శలు చేసేవారా..? అని ప్రశ్నించారు. తమకు, తమ ప్రభుత్వానికి కక్ష సాధింపు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.

### సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ సస్య శ్యామలం

రాయలసీమను సస్య శ్యామలం చేయాలని అన్న ఎన్టీఆర్ సంకల్పిస్తే, ఆయన ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు నాయుడు నడుం బిగించారని మంత్రి సవిత తెలిపారు. 2014-19 మధ్య రాయలసీ సాగునీటి ప్రాజెక్టుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు రూ.12 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత 19 నెలల కాలంలో రూ.8 వేల కోట్లకుపైగా వెచ్చించామన్నారు. నేడు రాయలసీమలో ఉన్న తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత టీడీపీ ప్రభుత్వాలదేనన్నారు. అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్...రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క రిజర్వాయర్ కాని, ఒక కాలువను కాని నిర్మించలేదనిచ ఆయన రాయలసీమ ద్రోహి అని మండిపడ్డారు. ఇదే విషయమై జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీయాలని మంత్రి సవి పిలుపునిచ్చారు.

ఆంజనేయ స్వామికి స్థలం ఇచ్చి

## భక్తిని చాటుకున్న భక్తుడు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయముకు గుంతకల్లు కు చెందిన పువ్వాడ చంద్రశేఖర్ కుమారులు శ్రీనివాసులు, గురుప్రసాద్ లు తమ



స్వార్జితము లో గల కసాపురం గ్రామం నందలి ఎల్ పి నెంబర్ 04 /2009 దాఖలా ప్లాట్ నంబర్లు 16, 24 మరియు 25 లో మొత్తం 269.35 చదరపు గజాలు స్థలం ను దేవస్థానం కార్యనిర్వాహనాధికారి విజయరాజుకు గుంతకల్లు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ నంబర్ 722/2026 ద్వారా చేసి దేవస్థానం ప్రధాన అర్చకులు రాగవాచార్యులు, ఉప ప్రధాన అర్చకులు ప్రశాంత్, ఏఈఓ వెంకటేశ్వరుడు, కసాపురం గ్రామ పెద్దలు హనుమన్న, మనోహర్, ప్రసాదరెడ్డి, తిక్కస్వామి, రామాంజనేయులు సమక్షంలో అందచేసియున్నారు. ఇట్టి స్థలం మార్కెట్ రేట్ ప్రకారం దాదాపు 25 లక్షలు వరకు ఉండగలదని అంచనా వేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## " ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా.."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా డివిజన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డివిజన్ లోని గుంతకల్లు- రాయచూర్ మధ్య ఎలాంటి ముందస్తు సమాచారం



గాని,హడావిడి గాని లేకుండా సాదాసీదాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా రాయచూరులోని క్రూ బుకింగ్ లాబీలో రికార్డులను,యాంత్రిక పరికరాలను సునిశితంగా పరిశీలించారు. అనంతరం రాయచూరు రైల్వే స్టేషన్ లో ప్రయాణీకుల సౌకర్యాలను, రైల్వే వినియోగదారులకు అందిస్తున్న సదుపాయాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకులు, వినియోగదారులకు ఇబ్బందులుకలుగకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో టి ఆర్ ఎస్ ఓ డిఇఇ నాగేశ్వరరావు,డిఇఎన్ నార్త్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి చిన్న మిట్ట నుండి బోగాదమ్మ కనుమ వరకు చేపడుతున్న టువంటి రహదారి పనులు గురువారం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్



పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న టువంటి పనులను పరిశీలించి,త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీ నరసారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్ర రెడ్డి,జీనులకుంట బావ, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా మురళీకృష్ణ

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల తహసిల్దారుగా మురళీకృష్ణ గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలోకదిరి మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై తలుపుల మండలం తహసిల్దారుగా నియమించడం జరిగింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తహసిల్దారుగా మురళీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని తహసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు.





## విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జేసి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు.సబ్ స్టేషన్ పునఃప్రారంభం తో పట్టణంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది అన్నారు.అనంతరం విద్యుత్ అధికారులు ఈ.ఈ పద్మనాభ పిళ్లై మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ సబ్ స్టేషన్ పెన్నా నదికి నీరు ఉధృతంగా పారడంతో విద్యుత్ స్తంభాలు పడిపోవడం జరిగిందన్నారు. దీంతో మరమ్మత్తులు నోచుకోక విద్యుత్ సరఫరా నిలిచిపోవడం జరిగింది అన్నారు.ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చొరవతో విద్యుత్ సబ్ స్టేషన్ రూ. 56 లక్షల వ్యయంతో పునః ప్రారంభం చేయడం జరిగిందన్నారు. దీంతో పట్టణంలోని 12 వేల పైచిలుకు సర్వీసులకు మెరుగైన విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిలు ప్రభాకర్ రావు, రంగస్వామి అనంతపురం,ఏఈలు వీరాంజనేయులు, రాజారాం, తదితర విద్యుత్ అధికారులు, సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని ఆంజనేయ స్వామి మాన్యంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తో కలిసి పరిశీలించారు. అలాగే పట్టణంలోని నందలపాడు సన్యాసి మఠంలో ప్రాంతంలో పర్యటించారు. కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్ కుమార్, మున్సిపల్ అధికారులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం!!

### ఆరుగురికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో గంజాయి అక్రమ వ్యాపారంపై న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. గంజాయి విక్రయాల్లో పాల్గొన్న ఆరుగురు నిందితులకు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు చెరో లక్ష రూపాయల జరిమానా విధిస్తూ అనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. రెండు వేల ఇరవై ఒకటి జూన్ పదిహేడవ తేదీన అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పక్కా సమాచారం అందుకున్న అప్పటి ఎస్ఐ నబి రసూల్ తన సిబ్బందితో కలిసి ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో బళ్లారి రోడ్డుపై వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా, అందులో మొత్తం ఇరవై తొమ్మిది కిలోల వంద గ్రాముల గంజాయి లభ్యమైంది. ఈ ఘటనలో అనంతపురం, సత్యసాయి మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఆరుగురిని నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ మురళీధర్ రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షుల వాంగ్మూలాలు, ఆధారాలను పరిశీలించిన అనంతరం నేరం రుజువైనట్లు తేలడంతో న్యాయమూర్తి సత్యవాణి నిందితులందరికీ పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు చెరో లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును ప్రభుత్వ న్యాయవాది లేపాక్షి నాయుడు న్యాయస్థానంలో వాదించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోర్టు పర్యవేక్షణ విభాగం అధికారులు, రూరల్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచడంతో నిందితులకు శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోందనడానికి ఈ తీర్పు నిదర్శనంగా నిలిచింది.

### రైతు పక్షపాతి
# చంద్రబాబు నాయుడు

**పట్టు రైతులకు సబ్సిడీ పరికరాల పంపిణీ చేసిన మంత్రి సవిత**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టు రైతులకు విస్తృత స్థాయిలో సబ్సిడీతో కూడిన పరికరాలను అందజేస్తోందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, భువన విజయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టు రైతులకు సబ్సిడీతో కూడిన పట్టు పరిశ్రమ పరికరాలను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడుతూ సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం సిరికల్చర్ రైతులకు సబ్సిడీ షెడ్లు, ఆధునిక పరికరాలు పురుగుల మందులు అందజేస్తున్నామని తెలిపారు. పట్టు సాగు చేసే రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు, సిరికల్చర్ జెడి శోభారాణి, పెనుగొండ డివిజన్ ఏడి ఉమామహేశ్వరరావు, సిరికల్చర్ ఆఫీసర్ నాగార్జున, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**75మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ చేసిన మంత్రి**

సామాజిక సేవలో చేతన ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో చేతన ఫౌండేషన్ సహకారంతో 75మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను మంత్రి సవిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే నమ్మ కంతో చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ గత 20ఏళ్లుగా నిరంతరంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తెలిపారు. అనంతరం 75మంది లబ్ధిదారులకు తోపుడు బండ్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత దంపతులను చేతన ఫౌండేషన్ నిర్వాహకులు సత్కరించారు. అలాగే చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్, జాయింట్ సెక్రటరీ సీతారామయ్యతో పాటు ఇతర సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, చేతన ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకతతో నిర్వర్తించాలి

**- మున్సిపల్ కమిషనర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 40 వార్డులలో నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేలో పారదర్శకతతో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పలుచోట్ల నేరుగా కుటుంబంలో వెళ్లి సర్వే జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. అనంతరం కుటుంబంలోని సభ్యుల ద్వారా సర్వే అధికారులు చేపడుతున్న పనిని కూడా వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు సచివాలయాలను కూడా వారు ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయ ఉద్యోగులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎటువంటి తప్పులు చెయ్యకుండా వాస్తవమైన విషయాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కుటుంబ సమగ్ర సర్వేలో దాదాపు 50కు పైగా గల ప్రశ్నలకు కుటుంబ సభ్యుల ద్వారా వివరాలను అడిగి నమోదు చేయాలని తెలిపారు. తదుపరి ఐడి, ఆధార్ తో మరింత సమాచారాన్ని పూరించాలని తెలిపారు. ఇందులో భాగంగానే భవిష్యత్తులో ప్రతి కుటుంబం యొక్క సమాచారము ప్రభుత్వం వద్ద లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ విజయభాస్కర్, పట్టణ సచివాలయ కార్యాలయ ఇంచార్జ్ అశ్వత్థ నారాయణ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ పూర్తి

**- ఎక్సైజ్ సీఐ చంద్రమణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పరిధిలోని మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ పూర్తి అయ్యిందని ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు బార్ లైసెన్స్ దరఖాస్తుదార్ల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం లో లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని, ఇందులో ధర్మవరం టౌన్ లో ప్రకటింప బడిన రెండు బార్లకు గాను ఒక బార్ కి 4 దరఖాస్తు చేసుకోవడం, 4 దరఖాస్తు దార్లు లాటరీ ప్రక్రియ కు హాజరు కావడం జరిగింది అన్నారు. ఈ లాటరీ లో డోలా రాజారెడ్డి సక్సెస్ ఫుల్ దరఖాస్తు దారుడు కాగా, రిజర్వ్ దరఖాస్తుదారుడు గా లక్ష్మీ నారాయణ గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుపై ఫ్రాన్స్ పరిశోధకుల అధ్యయనం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** ప్రకృతి వ్యవసాయ సాగు ప్రభావం, రైతుల ఆర్థిక స్థితి, పంటల ఉత్పాదకతపై అధ్యయనం చేసేందుకు ఫ్రాన్స్‌కు చెందిన అంతర్జాతీయ పరిశోధకుల బృందం గురువారం మండలంలోని నార్సింపల్లి గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తూ, రైతులతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలు, సాగు విధానాలపై సమగ్ర సమాచారం సేకరించారు. పరిశోధక బృందం గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్) అధికారులు, గ్రామస్తులు కలిసి సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎద్దుల బండిపై ఊరేగిస్తూ స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను వారికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయానికి గ్రామస్తులు ఇస్తున్న ప్రాధాన్యతను పరిశోధకులు అభినందించారు. గ్రామంలో రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మా నాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఫ్రాన్స్‌కు చెందిన డా. బ్రునో డోరియన్ (సీనియర్ ఎకనామిస్ట్) మరియు పీహెచ్‌డీ పరిశోధకురాలు క్యారీ లేఫాల్ట్ ప్రకృతి వ్యవసాయంపై సెమీ--డైరెక్టివ్ ఇంటర్వ్యూల విధానంలో రైతులతో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా ముందుగా సీఆర్‌పీ నబీ రసూల్‌తో చర్చించి, ప్రకృతి వ్యవసాయం అమలు విధానం, రైతులకు కలుగుతున్న లాభాలు, ఖర్చుల తగ్గింపు, దిగుబడుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎటిఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, పీఎండిఎస్ మోడళ్ల కింద సాగు చేస్తున్న వివిధ పంటలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి ఫలితాలపై రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎస్ఎస్ సిబ్బంది ఏంటి హరికుమార్, గంగమ్మ, ఎల్-1 నారాయనప్ప, ఎన్ఎఫ్ఐ శ్రీహర్ష, ముత్యాలప్పతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధించిన ఫలితాలు అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనానికి ఉపయోగపడతాయని పరిశోధక బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది.

## ప్రకృతి వ్యవసాయంతోనే భూసార రక్షణ

**టింబక్టు కలెక్టివ్ 'చెలిమి' కార్యక్రమం**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:** రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల ప్రకృతికి జరుగుతున్న నష్టాన్ని నివారించి, భూసారాన్ని కాపాడు కోవడమే లక్ష్యంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ అడుగులు వేస్తోంది. సంస్థ నిర్వహిస్తున్న 'చెలిమి' కార్యక్రమంలో భాగంగా, చెన్నేకొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

**100 మంది రైతులకు వేప ఉత్పత్తుల పంపిణీ**

మండలంలోని కనుముక్కల, సుబ్బారాయునిపల్లి, గువ్వలగొందిపల్లి, ముష్టికోవెల గ్రామాలకు చెందిన సుమారు 100 మంది రైతులకు ఈ పంపిణీ చేపట్టారు. ఒక్కో రైతుకు 80 కేజీల చొప్పున మొత్తం 8 టన్నుల వేప చెక్కను అందజేశారు. దీంతో పాటు 1 టన్ను వేప నూనెను కూడా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఎకలాజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మితిమీరిన రసాయన ఎరువుల వాడకం వల్ల భూమి తన సహజ గుణాన్ని కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంటలకు చీడపీడల తాకిడి పెరిగి, పెట్టుబడి ఖర్చులు భారమై రైతు నష్టపోతున్నాడని తెలిపారు. సేంద్రియ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (చెలిమి) రవి, కల్పవల్లి సీఈఓ చిరంజీవి, ఫార్మింగ్ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, గ్రామసిరి సొసైటీ సీఈఓ తిరుమల దేవి, కార్యకర్త శెట్టిపల్లెప్పతో పాటు నాలుగు గ్రామాల ప్రజలు, సీఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామగిరి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ..



**రామగిరి మేజర్ న్యూస్:** మండల నూతన తహసీల్దార్ గా చెన్నకేశవ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న ఆయనకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా సంప్రదించవచ్చని, రెవెన్యూ సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యాలయంలో పారదర్శకమైన సేవలు అందించేలా సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సందా రాఘవ వితరణ

**- రూ. 50000 ఆర్థిక సహాయం అందించిన సందా రాఘవ సోదరులు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని రాజేంద్రనగర్ లో నిర్మిస్తున్న శ్రీ శ్వేతార్క వరాల వరసిద్ధి వినాయక దేవస్థానమునకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, చేనేత ప్రముఖుడు, ఉదార స్వభావుడు, మనసెరిగిన నాయకుడు సంధరాఘవ 50 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు సందా రాఘవా కు మరియు సంధా రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## రైలు పట్టాల కింద మృతి చెందిన వ్యక్తి వివరాలు లభ్యం

**- ధర్మవరం రైల్వే జిఆర్పి పోలీసులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసన్నాయనిపల్లి రైల్వేటేషన్ దగ్గరలో గల రైల్వే గేటుకు సమీపంలో ఈ నెల నాలుగవ తేదీన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందడం జరిగింది. ఈ విషయమై మృతి చెందిన వ్యక్తి వివరాలను మీడియాకు తెలిపారు. అనంతరం చనిపోయిన వ్యక్తి వివరాలను ధర్మవరం జిఆర్పి పోలీసులు కనుగొన్నారు. ఈ సందర్భంగా రైల్వే జిఆర్పి పోలీసులు షణ్ముఖనంద, మల్లికార్జున, చంద్రాయుడు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి వద్ద అంగీ జోబులో పోలీస్ శాఖకు సంబంధించిన ఐడి కార్డ్ లభ్యమయిందని తెలిపారు. మృతుడు సుబ్బరాజు అనంతపురంలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు కొనసాగిస్తున్నాడని, మద్యముకు అలవాటై, చెడు వ్యసనాలు కూడా లోను కావడంతో, లివర్ పూర్తిగా దెబ్బ తినడంతో ఆపరేషన్ నిమిత్తం 50లక్షలు కావాలని వైద్యులు తెలిపారు అన్నారు. ఓవైపు కుటుంబం, మరోవైపు అనారోగ్యం, మరోవైపు దురా అలవాట్లు ఉండడంతో నిత్యం మానసిక బాధతో బాధపడుతూ జీవితం మీద విరక్తితో ఈ నెల నాలుగవ తేదీన గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారాన్ని ఇచ్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 49 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** - పుట్టపర్తి నియోజవర్గం లోని 49 మందికి రూ.40.45 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు పంపిణీ చేశారు. గురువారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49 మందికి చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.3కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసి పేదలను ఆర్థికంగా ఆదుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిలో మిడుతూరు గ్రామ సమీపాన బుధవారం సాయంకాలం సమయంలో కారు ఢీకొని తీవ్రంగా గాయపడ్డ గుత్తి పట్టణానికి చెందిన షేక్ షేక్షావలి చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11:37 సమయంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గుత్తి పట్టణం ఎస్బిఐ కాలనీకి చెందిన షేక్షావలి లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ బుధవారం సాయంకాలం మిడుతూరు గ్రామ సమీపానగల పంచర్ షాప్ వద్ద లారీని ఆపి రోడ్డు అవతల వైపు టీ షాప్ కి వెళ్లి టీ తాగి తిరిగి వస్తుండగా గుత్తి వైపు నుండి ఞా08చీూ0339 నెంబర్ గల కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా గుత్తి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు సిఫారసు చేయగా అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి రాత్రి 10 గంటల సమయంలో చేర్పించగా చికిత్స పొందుతూ రాత్రి 11:37 మృతి చెందినట్లు షేక్షావలి తమ్ముడు షేక్ సాదిక్ వలి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆటో నుంచి కిందపడి మహిళ మృతి



**పరిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ధనాపురం గ్రామం చెరువు తూము మలుపు వద్ద గుడిబండ మండలం ముదిగుబ్బ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ(50) గురువారం ఉదయం 5.30నిమిషాలకు ఆటోలో చింతపండు హిందూపురం మార్కెట్కు తరలిస్తున్న క్రమంలో మలుపు వద్ద కిందపడి అక్కడికక్కడే మరణించింది. పరిగి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### అనాథలైన నలుగురు పిల్లలు.
### గతం లో తండ్రి విద్యుత్ షాక్ తో మృతి



**గుడిబండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ గ్రామంలో పొలం పనులు. కూలీ నాలి చేసుకొని జీవనం సాగించేది. తనకున్న కొద్దిపాటి పొలంలో చింత చెట్లలో చింతపండు ను ఆటో లో హిందూపురం మార్కెట్ తీసుకుపోతుండగా గురువారం తెల్లవారుజామున చింతపండును ఆటోలో సదరు లక్ష్మమ్మ కూర్చుని హిందూపురం కు బయలుదేరింది. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో పరిగి చెరువు వెనుక ఆటోలో వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈమె భర్త రాజగోపాల్ గత పది సంవత్సరాల క్రితం విద్యుత్ ఘాతంతో మృతి చెందడం జరిగింది. ఈ లక్ష్మమ్మ రాజగోపాల్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నట్లు సమాచారం. తల్లిదండ్రులు ఇద్దరు వివిధ ప్రమాదాల్లోమృతి చెందడంతో నలుగురు పిల్లలు అనాదులయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని అనాథగా మిగిలిన ఆ పిల్లలను ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లాకు చెందిన ఏఆర్ విభాగం హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక నవోదయ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో ఈ కార్యక్రమం జరిగింది. సుబ్బరాజు 1996, సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా చేరాడు. అనేక సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన అతను ప్రస్తుతం జిల్లా ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. నిన్న రైలు కిందపడి అతను మృతి చెందినట్లు సమాచారం. నవోదయ కాలనీకి చెందిన సుబ్బరాజు మృతదేహాన్ని ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో శ్మశాన వాటికకు తీసుకువెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందం గౌరవ వందనం సమర్పించింది. మృతుడికి భార్య రాధమ్మ, కుమారుడు మాధవ్, కుమార్తె మేఘన ఉన్నారు. కుటుంబాన్ని ఈ విషాదం తీవ్రంగా కలిచివేసింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంత్యక్రియల కోసం కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ




సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణలు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నవోదయ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, బ్యాచ్‌మేట్లు సూరి, ప్రకాష్, బిటిస్వామి, రామకృష్ణతో పాటు మృతుని బంధువులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన సుబ్బరాజు సేవలను గుర్తు చేసుకుంటూ సహచరులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## మౌంట్ నీరింగ్ ట్రెక్కింగ్‌లో విజయం సాధించిన ఈశ్వర్

### - అభినందించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర పట్టణానికి చెందిన ఆర్ ఈశ్వర్ మౌంట్ నీరింగ్ మరియు ట్రెక్కింగ్ రంగంలో విశేషమైన ప్రతిభను చూపి ఈ అరుదైన సాహస యాత్రలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన ఈశ్వర్ ను సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రత్యేకంగా ఆహ్వానించి అభినందించడం జరిగినది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత అడ్వెంచర్ స్పోర్ట్స్ వైపు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి విజయాలు సాధించి మంచి గుర్తింపును తేవడం మనకు మన జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు. అనంతరం జిల్లా క్రీడా అధికారి కిషోర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యువతకు అడ్వెంచర్స్ స్పోర్ట్స్ పై అవగాహన కల్పిస్తూ మరిన్ని విజయాలు సాధించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తదనంతరం జిల్లా కలెక్టర్ ఈశ్వర్ తో పలు విషయాల గురించి చర్చించి మౌంట్ నీరింగ్ ప్రయాణం శిక్షణ అడ్వెంచర్ రంగంలో తన అనుభవాల గురించి తెలుసుకొని ఈ రంగంలో మరింత ముందుకు సాగుతూ యువతకు మార్గదర్శకంగా నిలిచి ఎంతోమందిని ఈ అడ్వెంచర్ రంగంలోకి తీసుకొచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు ఈశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, హంద్రీనీవా పై పోరాటం ఉధృతం చేయాలి

### -వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీటి అవసరాలు తీర్చే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి, హంద్రీనీవా విస్తరణ కోసం పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాలని గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం లోని పోతిరెడ్డిపాడు గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ .. రాయలసీమ జిల్లాలకు సాగు, తాగు నీటి అవసరాలు తీర్చడానికి.. గత ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి, శ్రీశైలంలో 800 అడుగులు నీటిని తరలించేలా తీసుకున్నారని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచారని కొనియాడారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో రహస్య ఒప్పందంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపేసి.. ఎన్జిటి అభ్యంతరాల పేరుతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కు సమాధి కట్టి.. ఈ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా 40 రోజుల్లో 40 టిఎంసిలు నీరు తీసుకొచ్చేలా, 11వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలు వెడల్పు చేసేలా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ ను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లేపల్లి, దొరిగల్లు, మద్దన్నగారిపల్లి గ్రామాలలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం సిరిగారిపల్లి చెందిన అలుగు మల్లికార్జున సొంతనిధులు వెచ్చించి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సాయం అందించాలని ఆలోచనతో మొదటగా విద్యార్థుల పరీక్షలకు, పోటీ పరీక్షలకు,అవసరమైన స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనితెలిపారు. విద్యార్థులు సైతం కాలాన్ని వృధాచేయక చదువుపై ఏకాగ్రత నిలపాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు పాఠశాలలకు తన వంతు సాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి వారి విద్యాభివృద్ధికి సాయం అందించిన మల్లికార్జున ఈ సందర్భంగా వారు అభినందించారు.

## అక్షరాంధ్ర సెంటర్లను పరిశీలించిన ఎంపీడీఓ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ, కటారు పల్లి క్రాస్ గ్రామం నందు గురువారం అక్షరఆంధ్ర సెంటర్లను ఎంపీడీఓ రామకృష్ణ తనిఖీచేశారు. ఈ సందర్భంగా నిరక్షరాస్యులకు అక్షరాస్యతే ధ్యేయంగా అక్షరాంధ్ర సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా సెంటర్లను పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాంధ్ర సెంటర్ల వాలేంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో రైతు సమస్యలు పరిష్కారం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈపాస్ పుస్తకాలు పంపిణీ కి అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తానని తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ, విఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుండి బూదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం

## మూడు రోజులపాటు తిరునాళ్లు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామతత్తుల్యం రామనామ వరాననే మనోజపం మారుత తుల్యవేగం జితేంద్రయం బుద్ధిమాతం వరిష్టం, వాతాత్మజం వానర యోధ ముఖ్యం శ్రీరామదూతం శిరసానమామి మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో వెలసిన బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవము శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం మాఘ బహుళ షష్టి 6వ తేదీ శుక్రవారం మొదలు 8వ తేదీ ఆదివారం వరకు కార్యక్రమాలు జరుగుతాయని కార్యనిర్వహణాధికారి బి బాబు చైర్మన్లు ఏరి స్వామి, శివశంకరప్ప పురోహితులు జ్ఞానేశ్వర్ స్వామి వాసుదేవరావు, సలహాదారుడు మురళీకృష్ణ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 6వ తేదీ శుక్రవారం మాఘ బహుళ షష్టి ఉదయం శ్రీవారికి వేకు జామున శుద్ధోదక స్నానం, పంచామృతాభిషేకాలు, అలంకారణములు, అష్టోత్తరకుంకమర్చనలు, హనుమాన్ చాలీసా పారాయణం, నివేదన మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, ఉదయం 9 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం జరుగును. సాయంత్రం శ్రీ స్వామివారి ప్రదోష కాలపూజ, కుంకుమార్చన, పుష్పార్చనలు, రాత్రికి నివేదన తీర్థప్రసాద్వినియోగం నిర్వహించబడును. 7వ తేదీ శనివారం వేకువ జామున గంగపూజ, గోపూజ శ్రీవారికి శుద్ధోదక, పంచామృత అభిషేకములు, అలంకరణ, కుంకుమార్చన, పుష్పారచన, శ్రీవారి దర్శనం నివేదన తీర్థప్రసాద వినియోగం, సాయంకాలం ప్రదోషకాలపూజ, శ్రీవారి పల్లకి సేవా, గరుడ స్తంభ దీపారాధన 4:00 గంటలకు మధ్య రథోత్సవము అలంకరణ, రథము లాగడం నిర్వహించబడును. 8వ తేదీ ఆదివారం ఉదయం ప్రాత: కాల పూజ, శ్రీవారికి అభిషేకం, దర్శనం, నివేదన తీర్థ ప్రసాద వినియోగం, భక్తులకుశ్రీవారి దర్శనం, తిరునాళ్లు నిర్వహించబడును. 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు అనగా రెండు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు సుందరకాండ హోమము జరుగును. కావున అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి. 7వ తేదీ శనివారం ఉదయం దేవస్థానం వారిచే, సాయంత్రం బళ్లారి వెన్నపూసల కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం. అలాగే ఆదివారం ఉదయం రాళ్లపల్లి మనోజ్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాళ్లపల్లి అనంతయ్య సిప్లాన్ గ్రూప్ చైర్మన్ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. తిరునాళ్లకు వచ్చు భక్తులపెన్నా నది యందు నీటి నిల్వ ఎక్కువగా ఉన్నది కావున స్నానం చేయు భక్తులు జాగ్రత్తగా ఉండవలెనని, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు కోరడమైనది.

# మీ ఆశీర్వాదమే.. నాకు కొండంత అండ!!




-- దుర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారుస్తా
-- ఇంటి పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గత అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం చరిత్రలో ఎవ్వరికీ ఇవ్వని మెజార్టీ ఇచ్చి నన్ను గెలపించారు. మీ ఆశీర్వాదమే నాకు కొండంత అండ. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రాయదుర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారుస్తానంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐదు మండలాల లబ్దిదారులకు ఇళ్ళ స్థలాలు, పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఐదు మండలాల నుండి మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎక్కువ శాతం భూ సమస్యలు, ఇంటి స్థలాల వినతులే ఎక్కువగా వచ్చాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించి పేదలకు అండగా నిలవాలని భావించానన్నారు. ఆర్డీఓ తో పాటు ఐదు మండలాల తహసీల్దార్లతో చర్చించి ఇంటి పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సొంత స్థలం ఉన్నవారితో పాటు ప్రభుత్వ స్థలం లోను అధికారుల సహంకారంతో మొత్తం 4,186 ఇంటి పట్టాలు మరియు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం నాకు సంతోషం కలిగించిందన్నారు. నియోజకవర్గంలో కూడా అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ముఖ్యంగా జీడిపల్లి రిజర్వాయర్ నుండి బీటీపీ కి కృష్ణా జలాలు తీసుకురావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రూ.30కోట్లతో హెచ్చెల్సీ ఆధునీకరించామన్నారు. హంద్రీ నీవా విస్తరణ పనులు, ఆశ్రమ పాఠశాలల నిర్మాణం, ఆగిపోయిన రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. అలాగే సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేయించి దుర్గం అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలవ భరత్, ఆర్డీఓ వసంతబాబు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లి రాజు, పొరాళు పురుషోత్తం, ఉప్పర ఆనంద్, ఐదు మండలాల తహసీల్దార్లు నాగరాజు, రజాక్ వలి, శ్రీనివాసులు, ముని వేలు, బ్రహ్మయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి చిన్న, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, పాటిల్ మోహన్ రెడ్డి, బలరామిరెడ్డి, వన్నారెడ్డి తో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులపైనే దేశ భవిత

-డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా..




**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంటుందని, క్రమశిక్షణ,చిత్తశుద్ధితో కష్టపడి చదివి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించాల్సిన బాధ్యత విద్యార్థుల భుజస్కంధాలపై ఉందని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 44వ వార్షికోత్సవం గురువారం పాఠశాల ప్రాంగణంలో సాయంకాలసంధ్యా సమయాన,ఆహ్లాదభరిత వాతావరణంలో ఆనందోత్సాహాలమధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బి.మధుసూధనరావు ప్రారంభోపన్యాసంచేస్తూ పాఠశాల సాధించిన ప్రగతిని సభకు నివేదించారు. కార్యక్రమంలో పాల్గొన్న డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా మాట్లాడుతూ..కటిక చీకటిలో ఉషాకిరణాల ఉషస్సులో వెలుతురునిచ్చేది కేవలం విద్యమాత్రమే అని చెబుతూ విద్యాలేని సమాజం వెలుతురులేని చీకటిగా వర్ణించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సాహించవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులు,తల్లిదండ్రులపై ఉందన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోనూ, రైల్వేజోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభా సామార్థ్యాలను కనబరిచి, సాధించిన ఫలితాలతో గుంతకల్లు రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ చేతులమీదుగా రైల్వే జోనల్ ఉత్తమ పురస్కారాన్ని అందుకోవడం పాఠశాల విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల అంకిత భావానికి నిదర్శనమన్నారు.కార్యక్రమంలో డివిజనల్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మమత గుప్తా, ఏడిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఎన్ కో- ఆర్డినేషన్ జీబిఎస్ శ్రీనివాస్, డిపిఒ కో-ఆర్డినేషన్ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, రైల్వే డివిజనల్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## లాటరీ ద్వారా బార్ లైసెన్స్ ఎంపిక..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం పట్టణంలో రెండు బార్ లకు జరిగిన లాటరీలో లైసెన్స్ దారులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాటరీ ద్వారా ఎంపిక చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ జరిగింది. ధర్మవరం పట్టణంలో రెండు బార్ లకు సంబంధించి ఒక బార్ కు నలుగురు దరఖాస్తు చేసుకున్నారు. లాటరీ ద్వారా డోలా రాజారెడ్డి అనే వ్యక్తి లాటిరీ ద్వారా ఎంపిక కాగా, రిజర్వ్ దరఖాస్తుదారుడుగా లక్ష్మీనారాయణ ను నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేయండి..

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం శ్రీ సత్య సాయి జిల్లాలో పశు ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పశు ఔషధీ కేంద్రాలపై మొదటి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, పశుపోషకులకు నాణ్యమైన పశు ఔషధాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలోని పరిస్థితులు, వ్యాధి ప్రబలత మరియు పశుసంపద అవసరాలను పరిగణలోకి తీసుకొని జిల్లాకు అవసరమైన ఔషధాలు జాబితాను సిద్ధం చేయడానికి ప్రత్యేక పశువైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర పశుసంవర్ధక - పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నియంత్రణ పథకం ద్వారా పశు ఔషధా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన జనరిక్ పశు ఔషధాలు చౌక ధరలకే అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, జిల్లా సహకార అధికారి, ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అడ్మిషన్ల ప్రచారం

## ఎస్ఎస్ఎస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండలం కేంద్రంలో ఉన్న నారాయణ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యా సంవత్సరం పూర్తికాకముందే 2025--26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించి, విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఏఐఎస్‌బి . ఏఐఎస్ఓ విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వారు తహసిల్దార్ బాస్కర్ రెడ్డి సెలవులో ఉండటంతో సీనియర్ అసిస్టెంట్లు హరి , దినేశ్ లకు వినతి పత్రం సమర్పించారు .అదేవిదంగా మండల విద్యాశాఖ కార్యాలయం గేటు వద్ద వినతిపత్రాన్ని అందజేశారు. విధుల సమయంలో కార్యాలయంలో ఏ ఉద్యోగి అందుబాటులో లేకపోవడంతో గేటుకు వినతిపత్రాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐఎస్‌బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ,"ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యా సంవత్సరం పూర్తయ్యాక మాత్రమే కొత్త అడ్మిషన్లు ప్రారంభించాలి. కానీ నారాయణ పాఠశాల యాజమాన్యం ముందస్తుగానే అడ్మిషన్లు చేపట్టి, ఆన్లైన్ ప్రచారాలు, కరపత్రాల పంపిణీ ద్వారా విచ్చలవిడిగా ప్రచారం నిర్వహిస్తోంది. ఇది స్పష్టమైన ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన" అని తెలిపారు.అదేవిధంగా, మండల విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కిరణ్, అదే సమయంలో నారాయణ పాఠశాల కరెస్పాండెంట్‌గా ఉండడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని వారు ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ ప్రైవేట్ పాఠశాల నిర్వహణలో ఉండటం అనైతికమని, తక్షణమే ఆయనను విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ ధనార్జనే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తోందని, దీనిపై వెంటనే స్పందించి నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయడంతో పాటు సంబంధిత కరెస్పాండెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సుకృత్, మురళి, జయ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత, గిరిజన ప్రజలకు పూచీకత్తు లేని రుణాలు మంజూరు చేయాలి

## – వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దళిత, గిరిజనుల జీవనోపాధి కోసం.. బ్యాంకు పూచికత్తు లేకుండా.. విరివిగా రుణాలు మంజూరు చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న దళిత ,గిరిజన యువత.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పేదరికంతో మగ్గిపోతున్నారని, మరికొందరు నగరాలకు వలస వెళుతున్నారని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుందామంటే.. అక్కడ అధికారులు అనేక షరతులు, నిబంధనలతో... రుణాలు పొందలేక.. ఏం చేయాలో దిక్కుతోచక.. ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు గడిచిన దళిత, గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందని ధ్వజమెత్తారు. దళిత, గిరిజనుల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం పూచికత్తులు లేకుండా... రుణాలు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలో ఉన్న బ్యాంకులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాకే మారెన్న, దోణతిమ్మప్ప , గోపాల్, లాయర్ రామాంజినేయులు, ఎసన్న తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతులలో సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సచివాలయ ఉద్యోగులకు .. మార్చి లోపు పదోన్నతులు కల్పించి... న్యాయం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రిజర్వేషన్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకి మార్చి నెలలో పదోన్నతులు కల్పిస్తామని రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో కీలకమైన సంస్కరణలు తీసుకొచ్చి.. శాఖ ఉద్యోగులకు.. పదోన్నతులు కల్పించి.. ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చాలని తెలిపారు. అదే రీతిలో రాష్ట్ర సచివాలయం శాఖ ఉద్యోగులకి కూడా తగిన న్యాయం చేకూర్చి చరిత్రలో నిలిచిపోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వారు కోరారు.

2025 అక్టోబర్‌లో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై, ప్రమోషన్ చానళ్లపై అధ్యయనం చేయడానికి 10 మంది మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిందనీ, 2026 మార్చి నాటికి పరిష్కరిస్తామని కమిటీ నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని తెలిపారు.కనీసం ఉద్యోగ సంఘాల మీటింగ్ ఏర్పాటు చేసి అభిప్రాయాలు కూడా తీసుకోవడం లేదనీ, ఇప్పటికీ ప్రమోషన్ ఛానల్ పై, సీనియారిటీ ప్రకటించే విషయంలోనూ, ఇటీవల జరుగుతున్న మరణాలు పై, నోషనల్ ఇంక్రిమెంట్లు, పెండింగ్లో ఉన్న డిఏలు, చర్చలు జరగకపోవడంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ సచివాలయ ఉద్యోగుల పట్ల న్యాయం చేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం 2026 సంవత్సర డైరీను జిల్లా వ్యవసాయ అధికారి ముదిగల్లు రవి గురువారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని వ్యవసాయంలో రైతు స్థాయి వరకు తీసుకువెళ్లి విస్తరించడంలో వ్యవసాయ విస్తరణ అధికారుల పాత్ర కీలకమన్నారు. మండల వ్యవసాయ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులు మధ్య వారధిగా పనిచేస్తూ వ్యవసాయ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి శ్వేత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాలాజీనాయక్, భాగ్యశ్రీ,శైలజ, దిలీప్, గంగులప్ప సుజిత, అలేఖ్య, రంజిత,రామన్న, భరత్ ,పవన్ కుమార్, భాగ్యశ్రీ, ఈశ్వర్ రెడ్డి,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల స్థలాలకు కొలతలు వేయించాలి

## – జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలోని సర్వే నెం:41/1లో ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కొలతలు వేయించి.. స్థలాలకు సరిహద్దులు చూపించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఎంతోమంది కార్యకర్తలకు కురుగుంటలో గతంలో రెవెన్యూ అధికారులు ఇళ్లపట్టాలు మంజూరు చేశారని, అయితే స్థలాలకు కొలతలు వేయించి... హద్దులు లేకపోవడంతో.. కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని, గత ఎడాది అక్టోబర్ 29న జరిగిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో .. జిల్లా కలెక్టర్ ఆర్డీవోకు .. ఇళ్ల పట్టాలు పొందిన స్థలాలలో.. కొలతలు వేయించాలని సూచించారని తెలిపారు. అయితే ప్రస్తుత కలెక్టర్ కూడా ఈ విషయాన్ని తెలియజేసి .. కొలతలు వేయిస్తామని.. ఆర్డిఓ చెప్పడంతో... వేచి ఉన్నామని, తమరు చొరవ చూపి ఇళ్ల పట్టాలు పొందిన 171 మందికి.. కొలతలు వేయించాలని... ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు న్యాయం చేయాలని దాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 12న జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 12వ తారీకున దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకొని మరల 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సమ్మెను విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి,సురేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు పరచి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు వర్గాలకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకుని వస్తూ 50 కోట్ల మంది కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి లేబర్ కోడ్ లను తీసుకురావడం జరుగుతున్నదనీ మండిపడ్డారు. ఈ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను సౌకర్యాలను నిర్వీర్యం చేస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, పట్టణ కార్యదర్శి రామ్ దాస్, పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్, కమిటీ సభ్యులు మధు, భరత్, భాష, నారాయణ, నెట్టప్ప చంద్ర గోపి తదితరులు పాల్గొన్నారు.




# దారి విషయంలో వేధింపులు తాళలేక రైతు ఆత్మహత్యాయత్నం

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని తిమ్మనచర్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 396-ఏలో 12 ఎకరాలు, 396-బిలో 9 ఎకరాల భూమిని ఒక రైతు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములకు తాతల కాలం నుంచి ఒక సంప్రదాయ దారి ఉండగా, అదే దారిలో సి.కే. బసప్ప, డోలు ఎర్రి స్వామి, డోలు శేఖర్‌ల పొలాల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అయితే గత మూడు సంవత్సరాలుగా ఈ దారి విషయంలో వివాదం కొనసాగుతోందని, ట్రాక్టర్లు, లారీలు వెళ్లనివ్వమని, కేవలం ఎద్దుల బండికే దారి ఇస్తామని చెప్పడంతో పాటు వాహనాలు వెళ్లాలంటే డబ్బులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని బావిగడ్డ లింగాల కుమారుడు భాస్కర్ ఆరోపించారు. ప్రతిరోజూ పొలానికి వెళ్లే సమయంలో ఈ ముగ్గురు తరచూ గొడవలకు దిగుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ రోజు కూడా పొలం పనుల నిమిత్తం బావిగడ్డ లింగాలు, ఆయన భార్య పొలానికి వెళుతుండగా మళ్లీ అదే దారి విషయంలో గొడవ జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన బావిగడ్డ లింగాలుఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దారి సమస్యను అధికారులు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖలు తక్షణమే పరిశీలించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం కోరుతున్నారు. సంప్రదాయంగా వస్తున్న దారిపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, రైతుకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# జాతీయస్థాయి పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య సంచలన ప్రభంజనం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కక్కలపల్లి పంచాయతీలోని శ్రీ చైతన్య పాఠశాల సి.ఓ ఐపిఎల్, ఐపిఎల్ బ్రాంచ్ లో విద్యార్థులు జాతీయస్థాయి పోటీపరీక్షలలో అత్యంత గణనీయమైన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ.జీ.ఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం, మెడల్స్, క్యాష్ ప్రైజ్ అందజేశారు.విద్యార్థులను ఉద్దేశించి ఇంతటి ఘనత సాధించడానికి యాజమాన్య సహకారం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన,విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహాయ సహకారాలు దోహదపడ్డాయని కొనియాడారు. అంతేకాకుండా చైతన్యలో చదువుతున్న ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి అమోఘమైన ప్రతిభను కనుపరుస్తూ.. రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో శ్రీ చైతన్య కీర్తిని మారు మ్రోగిస్తున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయి పోటీ పరీక్షలలో ఐ ఏ పి టి లో నలుగురు విద్యార్థులు అర్హత సాధించి మెడల్స్ పొందారు ఐ ఓ క్యు ఎం పరీక్షలలో 8 మంది జాతీయస్థాయిలో అర్హత సాధించారు డాక్టర్ హోమి బాబా బాల వైజ్ఞానిక్ పరీక్షలలో 33 మంది అర్హత సాధించి సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో క్యాట్ పరీక్షలలో 323 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 100 మందికి గోల్డ్ మెడల్స్ 52 మందికి క్యాష్ ప్రైజ్ అవార్డులు గెలుచుకున్నారు. ఇంతటి ఘనత సాధించడానికి కృషిచేసిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయ బృందాన్ని సిబ్బందిని కొనియాడారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు మాట్లాడుతూ.. విద్యార్థుల కృషి తోపాటు ఉపాధ్యాయుల శ్రమ మేలికలయిక మీ విజయం కావున విద్యార్థులు గురువులు చెప్పిన విషయాన్ని చక్కగా పాటిస్తూ మీ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులలో బలమైన కోరిక సాధించాలనే తపన లక్ష్యసాధన కోసం పడిన శ్రమ వల్ల విద్యార్థులు ఘనత సాధించాలని కొనియాడారు. ప్రతి విద్యార్థి కోరిక నమ్మకం ఆశ పెట్టుకోవడం అనే అలవాట్లను అలవర్చుకొని వారి వారి కలలను సహకారం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ శ్రీనివాస, పట్నాయక్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్డీవో కార్యాలయంలో రాస్తా కోసం పశువులతో నిరసన వ్యక్తం చేసిన పాడి రైతులు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం మహంతపురం గ్రామంలో రోజురోజుకు రస్తా వివాదాలు భారీగా పెరిగిపోతున్నాయి. దశాబ్దాలుగా గ్రామస్తులు వినియోగిస్తున్న మార్గాన్ని వ్యక్తిగత ఆస్తిగా కోరుకుంటూ అడ్డంకులు ఏర్పాటు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. పంచాయతీ రికార్డుల్లో రాస్తా గా ఉన్న మార్గాన్ని అక్రమంగా ఆక్రమించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పలుమార్లు



**రామాంజనేయులు,లింగప్ప**

అధికారులు దృష్టికి తీసుకుపోయి, ఎన్ని వినోదాలు ఇచ్చిన స్పష్టమైన చర్యలు అధికారులు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం రామాంజనేయులు, లింగప్పనే పాడి రైతులు ఐదు రోజులుగా తమ పొలం లో పాడిపశువులు తీసుకుపోకుండా రాస్తాకు అడ్డం వేశారని, స్థానిక తహసీల్దార్ ఓబులేష్ సృష్టికి ప్రజా సమస్యల సమస్యల పరిష్కార వేదికలు లో దరఖాస్తు ఇచ్చిన స్పందన లేకపోవడంతో తమకు ఉన్నటువంటి ఎనిమిది పశువులను ఆర్డిఓ కార్యాలయం ఆవరణంలో కట్టివేసి నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఆర్డిఓ వసంత బాబు లేకపోవడంతో ఏవో చంద్రశేఖర్ అసహనానికి గురి అయ్యి పక్కకు



కట్టివేయించారు. అయినప్పటికీ పాడి రైతులు ఆర్డీవో వసంత బాబు వచ్చి తమ సమస్యకు పరిష్కారం చూపేంతవరకు ఇక్కడే ఉంటామని చెప్పడంతో, చివరకు ఆర్డిఓ పోలీసుల సహాయంతో పశువులను గోశాలకు తరలించేందుకు సిద్ధం చేశారు. చివరకు పోలీసులు గోశాలకు తరలించేందుకు సిద్ధమైనప్పుడు, రైతులు తమ పశువులను అక్కడ నుంచి తీసుకొని తమ ఊరికి వెళ్ళిపోయారు. తమ సమస్యకు పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ ఆవరణంలోనికి కూడా తమ పశువులను తీసుకెళ్తామని రైతులు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జిలాని బాషను పరామర్శించిన వై కాపా నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ పామిడి లోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్సీపీ కళ్యాణదుర్గం మండలం బాల వెంకటాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు జిలాన్ భాష ను పరామర్శించి ధైర్యం చెప్పిన పార్టీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, కన్వీనర్లు గోళ్ళ సూరి, పాలబండ్ల చంద్ర శేఖర్ రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు దొడగట్ట మురళీ, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంపై వైకాపా నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించిన

**సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్**

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్ తోటి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నిన్న జరిగినటువంటి రొల్ల మండలంలో మండల ప్రజా పరిషత్ ఎన్నికల అవిశ్వాస తీర్మానం చేసిన తర్వాత మన కూటమి ప్రభుత్వంపై అలానే అభివృద్ధి గురించి తప్పుడు వ్యాఖ్యలు మాట్లాడారని ఆ వ్యాఖ్యలను తిప్పి కొట్టడానికి స్థానిక నాయకులతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాల గురించి వివరిస్తూ ఇప్పటికే ప్రతి మండలానికి ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం సిసి రోడ్లు,బి టి రోడ్లు, ఇక ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ సైకో వైఎస్ఆర్సిపి నాయకులు అంటూ వ్యాఖ్యానిస్తూ వారు మాట్లాడిన మాటలపై తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం జరుగుతున్న మడకశిర నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమల గురించి వివరించి అలాగే మన కృష్ణార్జునుల మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్న మరియు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్న గురించి ఎవరైనా సరే తప్పుగా మాట్లాడిన తప్పుగా రాసిన విడిచి పెట్టేది లేదని అలాగే మా కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని వైఎస్ఆర్సిపి నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, తమ్మడేపల్లి హనుమంతరాయ, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన బికె పార్థసారథి, యువ నాయకుడు బికే సాయి కళ్యాణ్

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లో కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి మరియు యువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్ కలవడం జరిగింది.



# పంచాయతీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## మండల అధికారులతో మంత్రి సవిత సమీక్ష



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డిఈ తదితర అధికారులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా గ్రామాల్లో ఉన్న సమస్యలు, పంచాయతీల్లో చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరంగా చర్చించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ మురళి, డిఈ వెంకటరమణ, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్డీఏ కూటమి నేతల సమక్షంలో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ

# రావులచెరువులో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు

**ధర్మవరం, మేజర్డ న్యూస్ :** దర్మవరం రూరల్ మండలం రావులచెరువు గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో, సభా ఏర్పాట్లను హరీష్ బాబు గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ మండల ఎంఆర్ఓ సురేష్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని హరీష్ బాబు అధికారులకు సూచించారు. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకు భరోసా కల్పించే కీలకమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. అధికారులు, నాయకులు సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్ర, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, నేలకోట రాము, నేలకోట తండా చిరు, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ లేదని శ్రీవారి ముందు జగన్ ప్రమాణం చేయగలరా?

**వైసిపిని సూటిగా ప్రశ్నించిన పత్తి చంద్రశేఖర్**

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలనకు కల్తీ లడ్డు పరాకాష్ట నెయ్యి కల్తీ లేదని శ్రీవారిపై ప్రమాణం చేస్తారని జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. గురువారం పుట్టపర్తి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి మహా ప్రసాదమైన లడ్డులో నెయ్యిలా కనిపించేందుకు వైసీపీ హయాంలో వాడిన కల్తీ నెయ్యి లో మోనోగ్లిజరైట్స్ అనే రసాయనం కీలకమైంది. దాన్ని కొవ్వు ద్వారా తయారు చేస్తారు. కొవ్వును 200 నుంచి 250 సెంటిగ్రేడ్ వద్ద వేడి చేసి దాని ద్వారా మోనోగ్లిజరైట్స్ తయారు అవుతాయని కెమికల్ అనలిస్టులు చెబుతున్నారన్నారు. మరి అలాంటి రసాయనం కల్తీ నెయ్యిలో వాడితే లడ్డూ అపవిత్రం కాలేదని వైసీపీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. పాలు లేవు, పెరుగు లేదు వెన్న లేదు అయినా నెయ్యి తయారైంది. అదెలాగో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న మేధావికే తెలుసు అన్నారు. తిరుమలకు వెళ్ళిన నెయ్యి ట్యాంకర్లలో చుక్క నెయ్యి లేదు. మోనో గ్లిజరైట్ బీటా కెరాటిన్, ఎసిటిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ లాంటివి వాడి నెయ్యి లాంటి ద్రవం సృష్టించారు. భక్తులను నిలువునా మోసం చేసిన వైసీపీ మేం నేరం చేయలేదు కేవలం హిందువుల్ని, వెంకన్న భక్తుల్ని మోసం మాత్రమే చేశామని దబాయించడం వారి బరితెగింపుకి నిదర్శనం అన్నారు. కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం అర్థరహితం అన్నారు .వైసీపీ వాళ్ళు అధికారంలో ఉండి ఘోరాలు చేశారు. ఆ తరవాత అధికారంలోకి వచ్చింది కూటమి. మా పాలనలో పరిశీలన చేయగానే వాస్తవాలు బయటపడ్డాయి. వాటిని చూసి చలించిపోయి శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకొంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని 2024 సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. ఆ దీక్షను కూడా వైసీపీ వాళ్ళు తప్పుబడుతున్నారు అంటే వాళ్ళకు దేవుడంటే భక్తి, భయం లేవు. ధర్మం మీద విశ్వాసం ఏమాత్రం లేదన్నారు. జగన్ అండ్ కో




తిరుమల లడ్డు ను వారు కల్తీ చేయలేదని శ్రీవారిపై ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. మరోసారి తమ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే క్షేత్రస్థాయిలో తిప్పికొడతామని పత్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అబ్బుల్ ఒడిసి మండల అధ్యక్షుడు ఈశ్వర్, బుక్కపట్నం మండలం అధ్యక్షుడు జయరాం తోట అనిల్ కుమార్ సింగిల్ విండో డైరెక్టర్ నారాయణస్వామి బొడపటి సాయికుమార్ అల్టిమేటమిచ్చారు.

# ఒత్తిడి నియంత్రణతోనే మెరుగైన ఆరోగ్య జీవనం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో హెల్త్ అండ్ వెల్నెస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ మంచి ఆరోగ్యం ఉంటేనే వ్యక్తి తన రోజువారీ పనులను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమని, సమాజ అభివృద్ధికి కూడా ఆరోగ్యవంతమైన వ్యక్తులు అవసరమన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు అలవర్చుకోవాలని, ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా మెరుగైన జీవన నాణ్యత సాధించవచ్చని ఆయన సూచించారు. ముఖ్య అతిథిగా హై పెర్ఫార్మన్స్ వెల్ బీయింగ్ కోచ్ ఆక్సిస్ఫర్డ్ ఫెసిలిటేటర్ జయ ప్రకాష్ మాట్లాడుతూ నేటి మారుతున్న జీవనశైలిలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక , భావోద్వేగ శ్రేయస్సును కూడా సమానంగా కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధులు లేకపోవడమే కాకుండా, సంపూర్ణ శారీరక, మానసిక సామాజిక శ్రేయస్సు అని అన్నారు. విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన , మానసిక అలసటకు కారణాలను వివరించారు. సమయ నిర్వహణ, ధ్యానం, సానుకూల ఆలోచనలు, పరస్పర సంభాషణ ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచించారు. అవసరమైన సందర్భాలలో కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవాలని కూడా ఆయన ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాఎస్.వి ప్రసాద్ ,వివో శ్రీనాథ్, ఎన్ ఎస్ ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు జి .రాకేష్ ,లక్ష్మీరంగమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి బహుజన సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని , కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు సూచించారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఆయన స్థానిక ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్లు తెలిపారు. ఇందుకు నాయకులు సమాయత్తం కావాలన్నారు. బీఎస్పీ సత్తా ఎన్నికల్లో చూపించాలని, ఖచ్చితంగా గెలుపుదిశగా మన ప్రయాణం కొనసాగించాలని, కావున ప్రతి నాయకుడు ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేసి, ప్రజల్లోనే ఉండాలని ఆయన సూచించారు. అనంతరం పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు నాగరాజు, కృష్ణ అధ్యక్షులు జయచంద్ర, గంగాధర, హనుమంతు, తిప్పేస్వామి, మల్లేశ్, కొల్లారి తిప్పేస్వామి, ప్రభాకర, శివకుమార్, మైలార సింహాద్రి, నాగరాజు, మల్లేశప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్దార్థ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డిని నియోజకవర్గ వైకాపా నాయకులు గురువారం కర్నూలు పట్టణంలోని బైరెడ్డి సిద్దార్థ రెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ నాయకులు, వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి జె ఎన్ నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి,పట్టణ కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, టౌన్ రవితేజ, పాపసానిపల్లి నంజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి నరసింహారావు ప్రవచన ప్రాంగణాన్ని పరిశీలించిన- దేవినేని అవినాష్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** శ్రీ పట్టాభి రాముల వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరికపాటి నరసింహారావు ప్రవచనం ఈనెల 7 న పట్టణంలో కరణం చిక్కప్ప పాఠశాల మైదానంలో నిర్వహించనున్న గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం ఈ ప్రవచన కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఉండాలని శ్రీ పట్టాభిరామ దేవాలయం చైర్మన్ దేవినేని అవినాష్ వారం చికప్ప మైదానాన్ని పరిశీలించడం జరిగినది.

## చెరువు సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులతో సీఎం సమావేశం



సమావేశంలో పాల్గొన్న మండల చెరువు సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు

**హీరేహాళ్ మేజర్ న్యూస్ :** విజయవాడలో గురువారం నిర్వహించిన సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రంలోనే సాగునీటి సంఘాలు, చెరువు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో సమావేశం అయిన విషయం విధితమే... ఈ నేపథ్యంలో హీరేహాళ్ మండలం నుంచి దొడగట్ట చెరువు సంఘం అధ్యక్షురాలు బోయ రమాదేవి, రామాంజనేయులు, గొడసలపల్లి చెరువు సంఘం అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మడేనల్లి తిప్పేస్వామి , మల్లి కేతి పాలయ్య, ఉపాధ్యక్షుడు సుంకన్న, తదితరులు పాల్గొన్నారు..

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన ఎస్పీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 13, 14, 15,వ తేదీలలో గుత్తి మండలంలోని సేవాగఢ్ నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాల గోడపత్రికలను జిల్లా ఎస్పీ జగదీష్ గురువారం తన చాంబర్లో జిల్లా గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు పాలే జయరాం నాయక్, వెంకటరమణ నాయక్, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్భా మల్లికార్జున నాయక్, శివ కుమార్ నాయక్, శ్రీనివాస్ నాయక్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ ఉత్సవాలకు సెలవు దినంగా ప్రకటించాలని, భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, ధనుంజయ నాయక్, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# తాడిమర్రి డిప్యూటీ ఎంపీడీవో ఆర్. విజయ శేఖర్ నాయుడుకు "ఉత్తమ అవార్డు" ప్రదానం

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** స్థానిక స్వపరిపాలనలో పన్నుల వసూళ్ల పంచాయతీల అభివృద్ధికి మూలస్తంభాలని, ఆ దిశగా విశేష కృషి చేసిన అధికారులను గుర్తించడం అభినందనీయమని గౌరవ స్టేట్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ రావు పేర్కొన్నారు. గురువారం గోరంట్ల మండల కేంద్రంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, తాడిమర్రి మండలంలోని పన్నుల వసూళ్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను డిప్యూటీ ఎంపీడీవో ఆర్. విజయ శేఖర్ నాయుడుకు ఆయన చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. తాడిమర్రి మండలంలోని పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేస్తూ, వంద శాతం పన్నుల వసూళ్లే లక్ష్యంగా విజయ శేఖర్ నాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు కొనియాడారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో ఆయన చూపిన చొరవ ఇతర మండలాలకు ఆదర్శంగా నిలుస్తుందని సుధాకర్ రావు తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం డిప్యూటీ ఎంపీడీవో ఆర్. విజయ శేఖర్ నాయుడు మాట్లాడుతూ.. ఈ గౌరవం తన ఒక్కడిదే కాదని, మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరి సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. మండల అభివృద్ధిలో భాగస్వాములవుతూ, పన్నుల వసూళ్లలో అహర్నిశలు శ్రమించిన తాడిమర్రి మండల పంచాయతీ కార్యదర్శులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.



# ఉదిరిపికొండ తండా గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన..

**కూడేరు మేజర్ న్యూస్:-** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని వదిలిపికొండ తండా గ్రామం యందు గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి మాట్లాడుతూ హార్టికల్చర్ నుంచి కూడేరు మండలంలో ఆయిల్ ఫామ్ మొక్కలు ఎంకే అగ్రోటెక్ కంపెనీ ద్వారా రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందిని.హార్టికల్చర్ డిపార్ట్మెంట్ నుండి1.0 హెక్టర్ కు గాను మెయింటెనెన్స్ 5250 ప్రభుత్వం నుండి రూ.ఇవ్వడంజరుగుతుందిని.అంతర పంటకు కూడా 5250రూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇవ్వడం జరుగుతుంది అని రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా ఈ పంటకు పెట్టుబడులు చాలా తక్కువ మార్కెటింగ్ గురించి వివరణ ఇవ్వడం జరిగినది. అలాగే ఏ డి హెచ్ దేవానంద్ మాట్లాడుతూ, పంటకు వచ్చే తెగులు చీడపీడలు సమస్యల గురించి వివరించి పంటను ఎలా సాగు చేయాలి అనేది రైతులకు వివరంగా తెలియజేయడంజరిగింది. అంతేకాకుండా ఆ గ్రామంలో ఏఏ పంటలు సాగు చేశారు అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తెలుసుకుని వాటి నుంచి వచ్చే తెగుళ్ల చీడిపీడ సమస్యలు గురించి రైతు సోదరులకు వివరించారు. మండల ఉద్యానవన అధికారిని యామిని రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ పంట దిగుబడులు పంట సస్యరక్షణ గురించి రైతులకు పూర్తిగా వివరించారు. అంతేకాకుండా పామాయిల్ పంట సాగు చేసిన శంకర్ నాయక్ రైతుతో కూడా పామాయిల్ పంట గురించి ఆయన సాగు అనుభవాలను గురించి మాట్లాడించడం జరిగినది. వారు పామాయిల్ పంట సాగు ఎంత సులభము లాభాదాయకము పెట్టుబడి తక్కువ అని తెలియపరిచారు. ఈ కార్యక్రమము కు విహెచ్ఎ కీర్తి, ఎంకే అగ్రోటెక్ సిబ్బంది సుమంత్.మాట్లాడుతూ రైతులకు ఎకరాకు 50 మొక్కలు సరిపోతాయని మూడున్నర సంవత్సరం కు రైతుకు పంట చేతికి రావడం జరుగుతుందిని. ఇది సంవత్సరం పొడవున పంట పామాయిల్ సాగు చాలా సులభం లాభదాయకము మార్కెటింగ్ కూడా కంపెనీ నుండి రైతులకు సదుపాయం చేయడం జరుగుతుందిని, కంపెనీ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు ఉద్యాన శాఖ అధికారులు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు. కార్డ్ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# మంత్రి సవితమ్మను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** పెనుగొండలోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయంలో గురువారం రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా పాల ఏకరి కులానికి చెం దిన ఉప కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి గారు సానుకూలంగా స్పందించారు. అలాగే సోమందేపల్లి మండల కేంద్రం లో పాల ఏకరి కులదైవమైన వీర పాండ్యా కట్ట బ్రాహ్మణ విగ్రహ స్థాపన కోసం స్థలాన్ని కేటాయించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పైనా మంత్రి గారు సానుకూల స్పందన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాల ఏకరి కులస్తులను బీసీ కులాల జాబితా లో చేర్చడంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన కృషిని మంత్రి గుర్తు చేశారు. మంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ బీసీల పక్షానే ఉంటుందని, పాల ఏకరి కులస్తులు సమర్పించిన వినతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు.



# చేపల చెరువులు వేలం ..

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల సిరివరం పంచాయతీకి చెందిన చేపల చెరువులను వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ పేర్కొన్నారు, ఆ పంచాయతీ పరిధిలో గోపిశీదేవరపల్లి, సిరివరం చెరువుకు సంబంధించి వేలం పాట నేడు నిర్వహిస్తున్నామని, అందులో పాల్గొనేవారు 5000 రూపాయలు నగదును డిపాజిట్ చేసి పాల్గొనాలని తెలియజేశారు , ఉదయం 11 గంటలకు సిరివరం , 12 గంటలకు గోపిశీదేవరపల్లి గ్రామాలకు చెందిన వేలంపాట నిర్వహిస్తున్నామని తెలిపారు, 2025-2026 పసలి సంవత్సరముకు గాను లీజు ఉంటుందని తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టంపై వికసిత్ దాడి సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని ఈ నెల 1నుండి 8వ తేదీ వరకు గ్రామాల్లో ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భాగంగా సోమందేపల్లి మండలం పరిధిలోని రూకలపల్లి ముదిపుకుంట, జూలు కుంట వివిధ గ్రామాల్లో ఉపాధి కూలీలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేసి, ఈనెల తొమ్మిదో తారీఖు పెనుగొండ సబ్ కలెక్టర్ ఆఫీస్ తో వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బాల స్వామి, మండల సిపిఐ కార్యదర్శి రాజగోపాల్, 2004లో యూపీఏ గవర్న మెంట్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి కేంద్ర కమిటీ ఎంపీలు 70 మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు మాకు ఎటువంటి పదవులు వద్దు గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు వారి ఉపాధి కొరకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నో పోరాటాలు చేయగా జాతీయ మహాత్మగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ గవర్నమెంట్ ప్రారంభించింది బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో అనేక నిబంధనలు నిర్వీర్యం చేయాలని పూనుకున్నది ఇప్పుడు కొత్త పథకం వి బి జి రామ్ జి పేరు తెచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని చేస్తున్నది వి బి జి రామ్ పథకాన్ని తొలగించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రెండు పుట్ల పని విధానాన్ని తీసేయాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు ఎనిమిది వందల రూపాయల కూలి ఇవ్వాలని అడిగిన వెంటనే పని కల్పించాలని పని ప్రదేశంలో తాగడానికి నీరు మెడికల్ కిట్లు మజ్జిగ గడ్డపార పద్మకు పని ప్రదేశం 5 కిలోమీటర్లు దూరం ఉంటే చార్జీలు వేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశు జై శ్రీనివాసులు నంజుండప్ప శ్రీరాములు హనుమంతప్ప శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపు తో స్పందిస్తున్న అధికారులు

పాఠశాల అభివృద్ధికి విద్యాశాఖ అధికారిణి రూ. 10,000 విరాళం



**శెట్టూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేవలం విధులు నిర్వహిస్తే సరిపోదని, సేవా దృక్పథం కూడా అవసరమని శెట్టూరు మండల విద్యాశాఖ అధికారిణి వాణి దేవి నిరూపించారు. ?మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఆమె తన వంతు సహాయంగా రూ. 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కి ఫోన్ పే ద్వారా గురువారం అందజేశారు.

# 7న కూటమి నాయకులచే పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ

## - పాల్గొంటున్న మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధు పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లను హరీష్ బాబు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మవరం మండల ఎంఆర్ఓ సురేష్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని హరీష్ బాబు అధికారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకు భరోసా కల్పించే కీలకమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం

## ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** 2026 -27 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి విమర్శించారు. వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 35 లక్షల చేనేత మగ్గాలు ఉన్నాయని, చేనేత మీద ఆధారపడి ఎనిమిది కోట్ల మంది కార్మికులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జీవిస్తున్నారని, సుమారుగా 51 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు 200 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా దారుణమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ నానాటికి దిగజారిపోతోందని చేనేత పరిశ్రమలో పనులు లేక చాలీ చాలని కూలీలు ఒక వైపు, రంగులు, రసాయనాలు, పట్టు, నూలు, జరి ముడి సరుకు ధరలు నానాటికి ఆకాశమే హద్దు గా విపరీతంగా పెరిగిపోతుండటంతో మరో ప్రక్కన వారు తయారు చేసిన చీరలకు గిట్టుబాటు ధర లేక,చేనేత పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు వారి జీవన పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు పెరిగి పోతున్న ముడి సరుకు ధరలను అదుపు చేయలేక పోగా బడ్జెట్లో కనీసం 10,000 కోట్లు రూపాయలు అయినా కేటాయించవలసి ఉండగా నామమాత్రంగా 200 కోట్లు మాత్రమే కేటాయించి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. చేనేత కార్మికుడు చాలీ చాలని కూలీలు అప్పుల బాధతో ఆత్మహత్యలు పరంపర కొనసాగు తుంటే కనీసం వారిని బ్రతికించి చేనేత పరిశ్రమను కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, నిర్లక్ష్య వైఖరిని అవలంబి స్తుందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు కొత్తపల్లి బెస్త కిష్టప్ప, శంకర పురుషోత్తం, దేవాంగం వెంకటేశులు, రంగేపల్లి రాజు పాల్గొనడం జరిగింది.



# నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన!!

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత కార్యక్రమాలు!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఈ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నూతన క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ అంశాలపై ప్రజలకు విస్తృతంగా వివరించారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి అమల్లో ఉన్న కఠిన చట్టాలు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ సేవలు, హక్కుల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో నకిలీ కాల్స్, మోసపూరిత లింకులు, ఓటీపీ మోసాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 సహాయ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. రోడ్డు భద్రత అంశంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలు చట్టాలపై స్పష్టత పొందడంతో పాటు తమ భద్రతపై మరింత జాగ్రత్తగా ఉండేలా ప్రోత్సాహం లభించిందని పోలీసులు తెలిపారు.

# దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహా ప్రతిష్ట - ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరు మహేంద్ర

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణం నందు మొట్టమొదటిసారిగా మొట్టమొదటి దళిత (మాల) ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలకు ఆధ్యుడు దళితుల ఉన్నతికి పాటుపడిన స్వర్గీయ దామోదరం సంజీవయ్య విగ్రహ ఏర్పాటు కమిటీ, మరియు మాల మహానాడు మడకశిర తాలూకా వారిచే ఫిబ్రవరి 14 శనివారం 2026న దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం గుట్ట కింద పల్లి లోని మన ఆత్మీయ మాల కులస్తులందరినీ పేరుపేరునా పలకరించి సంజీవయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలతో కూడిన కరపత్రంను విడుదల చేశారు. గ్రామంలో ఉన్న మాల కులస్థులందరూ కూడా మడకశిర లోని విగ్రహ ఏర్పాటు కమిటీ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. మన మాల జాతి ఐక్యత కోసం ధర్మవరంలో ఉన్న మాల బంధువులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సత్యసాయి జిల్లాల మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగుమంచి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఉరుములు రాము, రాప్తాటి నియోజకవర్గం అధ్యక్షులు విజయకుమార్, నారాయణస్వామి, ప్రసాద్, రామ్మోహన్, పరశురాముడు, బాలు, మద్దిల గంగాధర్ ఆదిశేషు, సోము, కేశమ్మ, ముసలక్క తదితరులు పాల్గొన్నారు.





# కరికెర గ్రామం లో డిఆర్డిఏ వెలుగు సంఘం ద్వారా కెనరా బ్యాంక్ వారిచే ఆర్థిక ప్రోత్సాహం

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కరికెర గ్రామంలో మండల వెలుగు సిబ్బంది వెలుగు సంఘాలు మహిళ సంఘాలు రైతు సంఘాలకు జీవనోఉపాధి కల్పిస్తూ వారికి కావాల్సిన పనిముట్లు మరియు షెడ్లు పాడి పశువులు పెంపకం పాల ఉత్పత్తికి అవసరమయ్యే పనిముట్లు కట్టర్లు చేపలు ఉత్పత్తికి కావలసిన పరికరాలు పరిశీలించారు , వెలుగు సంఘం నుంచి గుడిబండ కెనరా బ్యాంక్ ద్వారా నిధులను ఇస్తారు గ్రామీణ ప్రాంతంలో రైతులకు జీవనోపాధికి వారి కుటుంబాలను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశంతో ఆర్థిక అభివృద్ధి చెందడానికి కృషి చేస్తూ ఆర్థిక ప్రోత్సాహం భాగంగా ఈ కార్యక్రమంల నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం రమణప్ప, వాసన్ సంస్థ ఉత్తప్ప, కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్య అసిస్టెంట్ మేనేజర్ శ్రీ సాయి,ఉదయ్ ఆక్వా నుండి వెంకట సాయి, నరసింహ, సీసీలు దేవరాజు క్లస్టర్ సిసి రామాంజనేయులు పవిత్ర సీఆర్పీ లు రైతు మిత్ర గ్రామ సంఘాలమహిళలు ప్రజలు .ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ 3 ఉదయ్ ఆక్వా యూనిట్లకు 15 లక్షల రూపాయలు రుణం మంజూరు చేశారు.

# ప్రజలకు సమాచారం లేకుండా ఓపెన్ ఫోరం

**ఏ మూడు కోట్లపనుల్లో లక్షే అవినీతిట.**

**ఏ పదుల సంఖ్యలో కూలీలు హాజరు**

**కుందుర్పి (మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన కుందుర్పి లో ఉపాధిహామీ పనులకు సంబంధించి ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 18వ రౌండ్ లో మండల వ్యాప్తంగా 13 పంచాయతీలలో 11 కోట్లతో వివిధరకాల పనులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు నిర్వహించారు అందుకు సంబంధించి గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయావరణంలో ఎంపీడీవో లక్ష్మీశంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓపెన్ ఫోరం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పిడి సలీంభాష,ఏపీడి సుధాకర్ రెడ్డి,అంబుడ్స్ మెన్ తో పాటు డిస్టిక్ విజిలెన్స్ అధికారి



శ్రీనివాస్,జూనియర్ విజిలెన్స్ అధికారి పరమేశ్వరులు పాల్గొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓపెన్ ఫోరం జరిగే రెండు,మూడు రోజుల ముందుగా పత్రికల ద్వారా ఉపాధికూలీలకు, మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు సమాచారాన్ని అందించి బహిరంగంగా ఓపెన్ ఫోరంలో నిర్వహించాలి. అప్పుడు కూలీలు,ప్రజలు పాల్గొని వారికి జరిగిన పనులు ఇతర సమస్యలను ఓపెన్ ద్వారా ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్తారు.అయితే మండలంలో గురువారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో మీడియాద్వారా,గాని వేరే ప్రసార మాధ్యమాల ద్వారా గాని ప్రజలకు,కూలీలకు సమాచారం అందించకుండా నిర్వహించడం వెనుక రహస్యం ఏమిటని మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో అవినీతి జరిగిందేమో అందుకోసమే ప్రజలకు సమాచారం లేకుండా ఏర్పాటు చేశారని కొందరు, ఉన్నతస్థాయి అధికారుల ఉత్తర్వులు, ప్రభుత్వ నిబంధనలన్న వీరికి అంత నిర్లక్ష్యమా అని మరికొందరు విమర్శిస్తున్నారు. మండలం లోని 13 పంచాయతీలలో దాదాపు 33 రోజులుగా డిఆర్పి లు వినోద్ మనోజ్, బొమ్మయ్య,శివయ్య ల ఆధ్వర్యంలో వివిధ రకాల తనిఖీలను నిర్వహించారు. అనంతరం గురువారం ఏర్పాటు చేసిన ఓఫన్ పోరంలో 13 కోట్ల పనులకు గాను కేవలం ఒకలక్ష నాలుగు వేల రూపాయలు అవినీతిని బయట పెట్టగా అందులో 33000 రికవరీలు 70 వేల రూపాయలు జరిమానాలు నిర్ధారించారు.ఈ కార్యక్రమం లో ఏపీవో మురళి,ఉపాధి సిబ్బంది రవీంద్ర,శర్మస్ వలి, రాధాకృష్ణ,సోమన్న,శివన్న రామంజి పదులసంఖ్యలో కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** అనారోగ్య బాధితుల పాలిట కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.గురువారం విజయవాడలోని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వగృహంలో కళ్యాణదుర్గం మండలం హులికల్లు గ్రామానికి చెందిన పీ అశోక్ అనే బాధితుడికి లాక్ రూపంలో 1,57,358 రూపాయల చెక్కును అందజేశారు..

# తహశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పచ్చా అశోక్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్లకు బదిలీపై వచ్చిన నూతన తహసీల్దార్ మధుసూదన్ నాయక్ ను లోకేష్ యువదళం అధ్యక్షులు పచ్చా అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.



చెన్నేకొత్తపల్లి నుండి గోరంట్ల బదిలీ కాగా గురువారం భాధ్యతలు స్వీకరించగా పచ్చ అశోక్ తో పాటు యువదళం సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి, అభినందనలు తెలుపుతూ హృదయపూర్వక స్వాగతం పలికారు. సామాన్య ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయనను వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, హరి, అనుమోలు, రూషభ దేవుడు, చాంద్ భాషలు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ పరివర్తన్ పోస్టర్లు ఆవిష్కరించిన ఉపకులపతి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నిగమా ఫౌండషన్, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ ప్రాజెక్ట్ పరివర్తన్ జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ, మై భారత్ ప్రభుత్వ ప్రతినిధి బిసాతి భరత్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా. జి. మమతా, డా. ఎం ఎల్ ఎస్ దేవకుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిగమా ఫౌండషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరివర్తన్ ద్వారా యువత కు మానసిక ఆరోగ్యం, మాదక ద్రావ్యాల నివారణ పై అవగాహనా కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయం అని పవర్కొన్నారు. ఎందుకు అంటే ప్రస్తుతం కాలం లో యువత చెడు వ్యాసనాలకు బానిస అయ్యి తమ భవిష్యత్తును నాశనం చెసుకుంటున్నారు కావున ఇంతటి చక్కటి అవగాహనా కార్యక్రమాలను 60 కి పైగా విద్యాసంస్థలలో యువత కు విద్యార్థులకు అవగాహనా కల్పించిన నిగమా ఫౌండషన్ సంస్థ సభ్యులకు అభినందనలు తెలియజేసారు ఇంకా ఎక్కువ మొత్తం లో వీటిపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి నషా ముక్త్ భారత్ కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో నిగమా ఫౌండేషన్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కో చైర్మన్‌గా గాండ్లపర్తి శివానందరెడ్డి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన నాల్గవ ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సభలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్ ఎల్ టి ఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డిని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర కో చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివానందరెడ్డి మాట్లాడుతూ.. తనపై ఎంతో విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ దామోదర్ రావు, అసోసియేట్ చైర్మన్ ఫణి పేర్రాజు, ఇతర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## మెడికల్ డిగ్రీ కోర్సులతో

# తక్షణ ఉపాధి, స్థిర భవిష్యత్తు

**– ప్రొఫెసర్ పవన్**

**హిందూపురం మేజర్ న్యూస్: -** ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలో మెడికల్ అనుబంధ కోర్సులు ఎంచుకుంటే తక్షణ ఉపాధి, వైద్య రంగంలో స్థిరమైన భవిష్యత్తు సాధ్యమని శాంతా విద్యాసంస్థల కార్డియా కేర్ ప్రొఫెసర్ పవన్ తెలిపారు. గురువారం పట్టణంలోని సువర్ణ భారతి, ఐకాన్, ఎల్.ఆర్.జి. జూనియర్ కళాశాలల్లో బైపీసీ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మెడికల్ డిగ్రీ కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు.నీట్‌లో ర్యాంకులు రాకపోతే నిరుత్సాహపడకండి. డిగ్రీలో బీఎస్సీ నర్సింగ్, కార్డియాక్ కేర్ టెక్నాలజీ, బి.ఫార్మసీ, అనస్థీషియా టెక్నాలజీ, రేడియాలజీ, ఆప్తాల్మాలజీ, ఎక్స్-రే టెక్నాలజీ, ఎం.ఎల్.టి, ఫిజియోథెరపీ వంటి కోర్సులు చేస్తే ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, కార్పొరేట్ హెల్త్ సెక్టార్‌లో వెంటనే ఉద్యోగాలు, వైద్య గౌరవం లభిస్తాయి అని పవన్ పేర్కొన్నారు. పేద, బడుగు వర్గాలకు ఇది గొప్ప అవకాశమని సూచించారు.పెరేసంద్ర (హిందూపురం సమీపం) శాంతా విద్యాసంస్థల్లో రాజీవ్ గాంధీ విశ్వవిద్యాలయం అనుమతులతో పదో తరగతి, ఇంటర్ బైపీసీ పూర్తి చేసినవారికి ఈ కోర్సులు ఒకే వేదికపై అందుబాటులో ఉన్నాయి. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు వైద్య కలలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్ ఆర్ జి అకాడమీ డైరెక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్లు సాయి, బిందు, బృందా తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా హత్య కేసు

# విచారణ జరపాలి

**టీఎం రమేష్ హత్య కేసులో తక్షణ న్యాయం జరగాలి**
**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుల్లాయప్ప డిమాండ్**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో లోలూరు కుళ్లాయప్ప మాట్లడుతూ ఈనెల 1న కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం ,తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన ?ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు,టీఎం రమేష్ ని దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదనీ ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్ 14 ప్రకారం, కేసు విచారణలో కాలయాపన లేకుండా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు విధానంలో విచారణ జరిపించాలన్నారు, నిందితులకు కేవలం 3 నెలల (90 రోజులు) కాలపరిమితిలోనే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకొని బెయిల్ రాకుండా పక్కా సాక్ష్యాలతో కేసును బలోపేతం చేయాలి. ఒక హత్య జరిగినప్పుడు వ్యవస్థలు స్పందించే తీరు మిగతా నేరస్థుల్లో వణుకు పుట్టించాలి. చట్టం అంటే భయం లేకపోవడం వల్లే దాడులు పునరావృతమవుతున్నాయి. నేరస్థులను కఠినంగా శిక్షించినప్పుడే మరో దళిత బిడ్డ ప్రాణం పోకుండా అడ్డుకోగలం, ?రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన దళితులపై, దళిత నాయకులపై దాడులు ఆగలేదు, ?ఈ కేసులో సాక్షులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలి,రమేష్ గారి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఒక కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుల్లాయప్ప,బూదెడు రామాంజనేయులు,ఓబుళపతి, కృష్ణ ,రమణయ్య ,మహేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో

# గెలుపు కోసం పిలుపు

**– చిన్నపిల్లల డాక్టర్ వెంకటరమణ**





**హిందూపురం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యత్వానికి పోటీపడుతున్న చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వెంకటరమణ తనను గెలిపించాలని వైద్యులను కోరారు. స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన పత్రికా గోష్టి లో ఆయనతో పాటు పలువురు వైద్యులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ నెల 9 న జరిగే ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పదవికి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికకు డాక్టర్లు సుమారు 55500 మంది ఓటు హక్కు కలిగి ఉంటారని, 13 మంది కౌన్సిల్ మెంబర్ల కు గాను 84 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. అయితే కంటెస్టెంట్ నంబర్ 78, ప్రోగ్రెసివ్ డాక్టర్స్ ఫోరం ప్యానల్ తరపున ఆయన బరిలో ఉన్నానని చెప్పారు. ఈసారి వారి ప్యానెల్ గెలిచినా వైద్యుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితం తో పనిచేస్తానని హామీ ఇచ్చారు. వైద్య వృత్తి గొప్పగా నిలబెట్టడం, వైద్యుల సమస్యలను కౌన్సిల్ కు వెల్లడించడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తమ ప్యానెల్ కు మద్దతు ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు జీవన , అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, సురేఖ దేవి, రోహిల్, గాయత్రి, సుప్రవీణ్ , తదితర పాల్గొన్నారు.



## ఆర్డీఓ, తహసిల్దార్ కార్యాలయాలను

# ఆకస్మిక తనిఖీ

**మడకశిర,, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాలను గురువారం సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుతగా ఆర్డీవో కార్యాలయంలోని రికార్డు గదిని ఆయన పరిశీలించారు.కార్యాలయం లోని పాత రికార్డులను భద్రపరచడమే కాకుండా, కార్యాలయ ప్రాంగణాన్ని మరియు రికార్డు గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. పారదర్శకతను పెంచేందుకు ప్రతి ఫైల్‌ను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. కార్యాలయంలోని ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మడకశిర డివిజన్ కొత్తగా ఏర్పడినందున, పెనుకొండ నుండి అవసరమైన అన్ని రికార్డులను వీలైనంత త్వరగా తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని కూడా తనిఖీ చేసి, మ్యుటేషన్ ఫైళ్లను తనిఖీ చేశారు, డిజిటల్ రికార్డులను ఆయన సమీక్షించి, కార్యాలయ రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధానం ప్రకారం అన్ని రికార్డులను సరిగ్గా మరియు క్రమపద్ధతిలో తయారు చేసి నిర్వహించాలని తహశీల్దార్ ను అదేవిధంగా సిబ్బందిని ఆయన ఆదేశించారు.





## ఆర్డిటి పాఠశాలలో విద్యాశాఖ అధికారుల

# సమావేశం..

**కమిషనర్ విజయరామరాజు అధ్యక్షతన**
**ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు**

**వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం పంగల్ రోడ్డు ఆర్డిటి పాఠశాలలో గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు వారి సిబ్బందితో పాఠశాల కమిషనర్ విజయరామరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, ఏడీలు మునీర్, శ్రీనివాసులు, డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల సందర్శన, నూతన పాఠశాలలకు అనుమతులు, ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలు, పదవ తరగతి వందరోజుల ప్రణాళిక అమలు తీరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.



### పదవ తరగతి విద్యార్థి ఇంటిని సందర్శించిన జెడి సుబ్బారావు..

విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామం లో 10 వ తరగతి విద్యార్థుల హౌస్ విజిట్ చేశారు. తల్లితండ్రులు, విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమం లో డీఈవో ప్రసాద్ బాబు, డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు, ఎంఈఓ వెంకటస్వామి పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. సిపిఐ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా నెలకొన్న భూ సమస్యలను, రైతాంగానికి భారంగా మారిన 22ఎ సమస్య పరిష్కారానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు నూతన తహసిల్దార్ మహేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా ముఖ్యంగా మండల కేంద్రం చుట్టూ ప్రక్కల గల లక్షలాది రూపాయలు విలువ చేసే భూములను ప్రభుత్వం 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. 1954 మునుపు ఉన్న పాత పట్టా భూములు రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, తిప్పయ్య, వెంకటేశ్వర్లు నాయక్, వెంకటరాముడు, గంగిరెడ్డిపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అంతకుమునుపు నూతన తాసిల్దారును మర్యాదపూర్వకంగా నాయకులు కలిశారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ముదిగుబ్బ కు చెందిన వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా కార్యదర్శిలుగా లక్ష్మీబాయి, జాస్తి అశోక్ కుమార్ నియామకం జరి గింది. గురువారం పుట్టపర్తి లో నిర్వహించిన సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, సత్యసాయి జిల్లా కిషన్ మోర్చాఅధ్యక్షులు సోమల ప్రకాష్ ఆధ్వర్యంలో వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, తమపై నమ్మకం ఉంచిన పార్టీ పెద్దలకు, కార్యకర్త లకు, మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.

## రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించిన విసి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రిపబ్లిక్ పేరేడే క్యాంపు జనవరి 1 తేది నుండి జనవరి 31 వ తేది వరకు జరిగిన రిపబ్లిక్ పేరేడే క్యాంపు లో పాల్గొన్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ పి. హర్షితో దయ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే. అపర్ణ ని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన వాలంటీర్ ను మరియు ప్రోగ్రాం ఆఫీసర్ ను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. జి. మమత ప్రశంసించారు.

## గ్రామ కమిటీ పత్రాలు అందజేత



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి ఓరువాయి గ్రామ పంచాయతీ కమిటీ నియామక పత్రాలు మండల కన్వీనర్ మండలం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కదిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ కార్యాలయంలో అందజేశారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పంచాయతీ కమిటీలు నియమించామని, గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి తమ లక్ష్యం అన్నారు. గ్రామ కన్వీనర్ పల్లె వెంకట రెడ్డి, బూత్ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పాత విధానంలో ఉపాధి పథకాన్ని

# కొనసాగించాలి

–సిపిఎం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా వ్యవసాయ కూలీలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిఐటియు నాయకులు గురువారం నూతన తాసిల్దార్ మహేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ పనుల అనంతరం జీవనోపాధి లభించక వలసలు వెళుతున్న వ్యవసాయ కూలీలకు స్థానికంగా పనులు కల్పించి ఉపాధి అందించడానికి 2005 లో దేశంలోనే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ లో కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికంగా పనులు లభించడంతో వలసలు తగ్గిపోయాయని, మారుమూల గ్రామాలలో సైతం ఇంకుడు గుంతలు, కందకాలు, భూమి చదును వంటి వ్యవసాయ రంగానికి అవసరమైన పనులు చేపడుతూ రైతులకు ఇతోధికంగా ఈ పథకం సాయం అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ పథకం నిర్వహణ లో కేంద్ర ప్రభుత్వం జిరాంజీ పేరిట పేరు మార్పు చేసి నూతన విధానాలను అమలు చేపట్టిందని తద్వారా వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రాంతాలు నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు, గతంలో ఉన్న విధానాలని అమలు చేసేలా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఈ సందర్భంగా వారు తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబ్జాన్ , కో కన్వీనర్ ముస్తఫా, ఓబులేసు, అల్లా బకాష్, రిక్షా ముస్తఫా, రఫీ, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ క్లినిక్ నిర్వా హకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మండల వైద్యాధికారులు అలేఖ్య, కల్పనారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రైవేట్ క్లినిక్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ రవినాయక్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రైవేట్ క్లినిక్ ల నిర్వాహకుల నియమనిబంధన లను సమగ్రంగా వివరించి తదుపరి చట్టాలపై అవగాహన కల్పించారు. పలు వురు మాట్లాడుతూ ప్రైవేట్ క్లినిక్ నిర్వాహకులు ప్రథమ చికిత్సకేంద్రం అని పేరు మాత్రమే పెట్టాలని, చికిత్సకోసం వచ్చే రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఇంజక్షన్. సెలూన్ కానీ అందించరాదని, ప్రథమ చికిత్స కేంద్రంలో పేషెంట్ల కొరకు బెడ్స్, ఐ వి సెట్, సెలూన్ స్టాండ్ వంటివి ఏర్పాటు చేయరాదని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు తగుచర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్వైజర్ సుధాకర్, రెడ్డమ్మ ప్రైవేట్ వైద్య నిర్వా హకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐని మర్యాద పూర్వకంగా

## కలిసిన చెరుకూరు గంగులయ్య



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్‌ను డివిఎంసి సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యాలు నివారణలో చట్టబద్ధ మైన చర్యలు తీసుకోవాలని గంగులయ్య కోరారు. ప్రజా సమస్యలపై సానుభూతితో స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎస్ఐ దిలీప్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, చట్ట పరిరక్షణలో ఎటువంటి రాజీఉండదని, బాధితులకు న్యాయం చేయడంలో ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు, కదిరి డివిజన్ డివిఎంసి సభ్యులు రవీంద్ర, హెచ్ఆర్సీసీఐ జిల్లా జనరల్ సెక్రటరీ కోటకొండ కృష్ణప్ప, కదిరి డివిజన్ సెక్రటరీ డి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి

## హాజరైన వైకాపా నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం వద్ద నిర్వహించిన చలో పోతిరెడ్డిపాడు బహిరంగ సభ కార్యక్రమానికి గురువారం నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం వైయస్సార్ సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని అదేవిధంగా చల్ల మధు, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డిని వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ ఆధ్యక్షులు రంగేగౌడ్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నిలకంఠపురం తిప్పేస్వామి, రాష్ట్ర పంచాయతీ కార్యాదర్శి నాగభూషన్ రెడ్డి, మండల్ కన్వీనర్ రామిరెడ్డి, టౌన్ కార్యాదర్శి బాలకృష్ణ, వైస్సార్సీపి సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, సోషల్ మీడియా కో కన్వీనర్ ధను,వైబి హళ్లి రంగనాథ్, చందబాషా, వైస్సార్సీపి నాయకులు, కార్యాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలు

# పకడ్బందీగా నిర్వహించాలి

– ఎమ్మెల్యే కందికుంట



**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మమర్రిమానులో శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా మూడు రోజులు పాటు జరిగే తిమ్మమాంబ మహోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గురువారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఇప్పటికే మర్రిమాను మూడు దఫాలుగా సందర్శించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన సాంస్కృతి కార్యక్రమాలు, యాత్రికులు వసతులపై పూర్తి స్థాయిలో పరిశీలించారు.పవిత్రమైన మర్రిమానులో ఈసారి జరిగే ఉత్సవాలు రెట్టింపు స్థాయిలో జరిగేలా అందుకు అవసరమైన సాంస్కృతి కార్యక్రమాలను ముందుకు తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను తిమ్మ మాంబ గ్రామ మహోత్సవాలను ఎన్నడూ లేని విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. ఈశా ఫౌండేషన్ సద్గురు వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు 14,15,16, తేదీల్లో 3 రోజుల పాటు ఉత్సవాలు కనివిని ఎరుగని రీతిలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మాట్లాడుతూ. తిమ్మమ్మ మాను క్షేత్రాన్ని పెద్ద స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని, తిమ్మమాంబ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ఎడాది మర్రిమాను వద్ద ఉత్సవాలు పెద్ద ఎత్తున జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. దాదాపు లక్ష పైగా భక్తులు పర్యాటకులు ఈ ఉత్సవాలకు ఆహ్వా నితులు కావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం మరి మనలో యాత్రికులకు భక్తులకు అవసరమయ్యే ఏర్పాట్లపై ఎమ్మెల్యే చొరవ చూపి సిసి రోడ్డు పనులు వేగవంతం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణు, మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, వెంకటనారాయణ, శ్రీనివాసులు, నారాయణ స్వామి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకులు విస్తృత ప్రచారం

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలం లోని గజ్జలప్ప గారిపల్లిలో గ్రామీణ ఉపాధి పథకం చట్టాలుపైన కరపత్రాలు పంచు తూ ప్రచార కార్య క్రమం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. కదిరప్ప మాట్లాడు తూ 2005 కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు హక్కుగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీ ణ ఉపాధి పథకాన్ని, ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం పేరు మారుస్తూ, చట్టాలను నీరుగారుస్తూ నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శిం చారు. ఉపాధి పథకాన్ని బలహీనప రచడం ద్వారా గ్రామీణ పేదలను వలస బాట పట్టేలా చేస్తున్న విధానాలకు శ్రీకారం చుట్టిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని,ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పిం చాలి,రోజువారీ కూలీ రేటును రూ.800కు పెంచాలి,పని ప్రదేశాల్లో మెడికల్ కిట్‌లు, తాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 9న కదిరి ఏపీఓ కార్యా లయం ఎదుట జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు, ప్రజలు హాజరుకా వాలని పిలుపు నిచ్చారు.లక్కసముద్రం పంచాయతీ గజ్జలప్పగారిపల్లి గ్రామంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప కార్యదర్శి రమణ,జిల్లా నాయకులు వెల్డింగ్ వెంకటనా రాయణ, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటనారాయణ, ఆంజనేయులు, మున్నయ్య, శంకర్, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ నుంచి శిక్షణకు వెళ్లిన బాలిక అదృశ్యం!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం పట్టణంలో పదిహేడు సంవత్సరాల బాలిక అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. యనుమల జోష్ణ అనే బాలిక తండ్రి యనుమల రాజరత్నం. ఆమె స్వస్థలం కంబదూరు, మండలం, ఆర్ డి టి కాలనీ. ప్రస్తుతం ఆమె అనంతపురం పట్టణంలోని శ్రీనివాస్ నగర్‌లో ఉన్న బాలాజీ హాస్టల్‌లో ఉంటూ, గుత్తి రోడ్డులోని టెలికాలర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటోంది. నాలుగో తేదీ ఉదయం సుమారు తొమ్మిది గంటల ముప్పై నిమిషాలకు శిక్షణకు వెళ్తున్నానని చెప్పి ఆమె హాస్టల్ నుంచి బయలుదేరింది. ఆ తరువాత నుంచి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో పాటు ఎక్కడికి వెళ్లిందన్న సమాచారం లభించడం లేదు. ఆమె ఎత్తు సుమారు ఐదు అడుగులు మూడు అంగుళాలు. చామన ఛాయ రంగు కలిగి ఉంటుంది. కుటుంబ సభ్యులు మరియు హాస్టల్ నిర్వాహకులు వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అనంతపురం మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పై వివరాలకు సరిపోలే బాలిక గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమాచారం అందించవలసిన నంబర్లు : సీఐ, 9490618679, ఎస్ ఐ,9346917115

## శాశ్వత పరిష్కారం చూపిన సర్పంచ్ ఆదినారాయణ



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని బసవన్న వీధి ప్రజలకు కొన్ని సంవత్సరాలు నుండి తాగునీటి సమస్య ఉండేది 15వ ఆర్థిక సంఘం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సర్పంచ్ ఆదినారాయణ నూతనంగా బోరు త్రవించి పైప్లైన్ వేయించడం జరిగింది , రాబోయే వేసవికాలం ని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో శాశ్వత పరిష్కారం చూపినామని ఆయన పేర్కొన్నారు, రాబోవు కొద్ది నెలలలో గ్రామ సర్పంచుల పదవీకాలం పూర్తి కానున్నాయి , ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో శాశ్వత పరిష్కారం చేపట్టినట్లు సర్పంచ్ పేర్కొన్నారు బసవన్న వీధి ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు .

### అభివృద్ధిని అడ్డుకుంటామంటే

# సహించం..

### జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమం తో కూడిన పరిపాలన కొనసాగుతుంటే ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడుతూ అభివృద్ధిని అడ్డుకుం టామంటే సహించే ప్రసక్తే లేదంటూ జనసేన ఇంచార్జ్ భైరప్రసాద్ అన్నారు.గురువారం పట్టణంలోని జనసేన కార్యాలయం నందు భైరవ ప్రసాద్ తో పాటు సీనియర్ నాయకులు, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ మీడియా సమావేశంలో మాట్లా డారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారనేది ముమ్మాటికీ నిజం. సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా బుకాయిస్తున్నారు.ఎన్.డి.డి.బి ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారన్నారు. ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టిందనీ, విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలిందన్నారు. ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుంది. దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబు ను జగన్ ఒక పావుగా వాడుకున్నారనీ తెలిపారు. సి.బి.ఐ. మాకు క్లీన్ చిట్ ఇచ్చే సింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని జగన్ గోల చేస్తున్నారని విమర్శించారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించండి. ఆ నివేదిక చూస్తే జనం మీ చెంపలు



వాయగొడతారు. ప్రజలకు వాస్తవాలు తెలియ చేసేలా ఒక ఫ్లెక్సీ వేయగానే గగ్గోలు పెడుతున్నారు. అంటే వీళ్ళకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమైంది. ?ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసీపీ గంజాయి బ్యాచ్ తో కొట్టించి, కాళ్లతో తన్నించి నపుడు ఏమైందో నీ సంస్కారం, మీ విలువలు. అప్పుడు రాక్షసానందం పొందింది జగన్ కాదా అని అడుగుతు న్నామన్నారు. అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు.. అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికేట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తోంది. లండన్ మందులు కూడా పని చేయడం లేదు. డోస్ పెంచాల్సిన అవసరం ఉంది.జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం... అవే పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయి. అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ, పేర్ని నాని వాడే బూతులు ఆయనకు వినసొం పుగా ఉంటాయనీ ఎద్దేవా చేశారు. ఆయన మాదిరిగా ఆటవిక పాలన చేయడం మా కూటమి ప్రభుత్వానికి తెలియదన్నారు. సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షులు చలపతి నాయకులు సాకే రవికుమార్ చిన్నపరెడ్డి అంజి బాబు, రామచంద్ర రామ మోహన్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యాహక్కు చట్ట సవరణ, ఓపిఎస్

## అమలు చేయండి: ఎస్టియు

### – ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా

**ఎన్.పి.కుంట, మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం సవరణ చేసి ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించాలని, దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జాతీయ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ జాతీయ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ 2010 కి ముందు నియ మితులైన ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించే ముందు అర్హత పరీక్షలన్నీ ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులను పాతిక సంవత్సరాల సర్వీస్ తర్వాత ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కావాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పార్లమెంట్ లో విద్యా హక్కు చట్టం సవరణ చేసి, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. పదవీ



విరమణ అనంతరం ఉద్యోగికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలే జిపిఎస్, సిపిఎస్ పేరుతో ఉద్యోగి భద్రతకు తిలోదకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నాయని వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం లోని లోపాలను సవరించాలని, ఎస్సీఈఆర్టీ సిలబస్ కు ప్రాధాన్యత ఇచ్చి మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ వి ఎన్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్త సమ్మెను

## జయప్రదం చేయండి



**ఓడిచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని లేబర్ కోడ్స్ బుక్స్విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు వి. వి.రమణ, కుళ్లాయప్ప ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ బుక్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటి యు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజ నాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చింద న్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. స్వతంత్రానికి మును పు పోరాడి సాధించుకున్నకార్మిక చట్టాలను సవరించడం చాలా అన్యాయం అన్నారు. ఈ ప్రమాదకర కోడ్స్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శంకర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని తహసిల్దార్‌కు వినతి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ రెడ్డి శేఖర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జివిఎల్ నరసింహులు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాస్తూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ .జి రామ్ జి పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదల కు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాలకే కాకుండా పట్టణ ప్రాంతాలకు ఏర్పాటు చేసి కూలీలందరికీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది



పోయి ఆ చట్టంలో కీలక మైనటువంటి 60 శాతం రాష్ట్రాలకు భారం పడేలా 40 శాతం నిధులు ఖర్చు పెట్టాలని 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా నూతన చట్టం తీసుకు రావడానికి తీవ్రంగా విమర్శించారు ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, నారాయణ, కృష్ణా నాయక్, సుధాకర్ రెడ్డి, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.